మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

ఎక్సలెన్స్ సెంటర్ నిర్మాణ పనులను పరిశీలిస్తున్న కలెక్టర్

చేనేత ఎక్సలెన్స్ సెంటర్ నిర్మాణ పనులు

త్వరితగతిన పూర్తి చేయాలి

- నారాయణ పేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

నారాయణ పేట, అక్టోబరు 23 ప్రభాతవార్త :నారాయణపేట జిల్లా చేనేత ఎక్సలెన్స్ సెంటర్ నిర్మాణ పనులను నవంబర్ నెలాఖరు నాటికి పూర్తి చేసి ప్రారంభానికి సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు. జిల్లా కేంద్రానికి సమీపంలోని సింగారం మలుపు వద్ద గల వృత్తి నైపుణ్య అభివృద్ధి కేంద్రం పక్కన కొనసాగుతున్న చేనేత ఎక్సలెన్స్ సెంటర్ నిర్మాణ పనులను ఆమె స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వర్‌తో కలిసి పరిశీలించారు. కలెక్టర్ సెంటర్‌లో డోర్లు లైటింగ్ టాయిలెట్ బ్లాక్ ప్రహరీ గోడ వంటి మిగిలిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. నమూనా మ్యాప్‌ను పరిశీలించి పనుల నాణ్యతను కూడా సమీక్షించారు హైదరాబాద్ టెస్కో ఓఎస్ డి రతన్ కుమార్ మహబూబ్‌నగర్ చేనేత జౌళి శాఖ ఏడితో కలసి సెంటర్ పురోగతిపై చర్చించిన కలెక్టర్ ఎట్టి పరిస్థితుల్లోనూ వచ్చే నెలాఖరునాటికి భవన నిర్మాణ పనులు పూర్తవ్వాలి అని స్పష్టంగా ఆదేశించారు. కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రవీందర్, అసిస్టెంట్ ఇంజనీర్ సాయి, మురారి, జిల్లా చేనేత జౌళి శాఖ ఏడి బాబు, ఆర్కిటెక్ట్ ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

టీకాల శిబిరాన్ని తనిఖీ చేస్తున్న కలెక్టర్ విజయేంద్ర బోయి

సకాలంలో గాలికుంటు వ్యాధి

నివారణ టీకాలు వేయించాలి

- మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి

మహబూబ్‌నగర్ బ్యూరో, అక్టోబరు23,ప్రభాతవార్త: జిల్లాలోని అన్ని గ్రామాలలో అక్టోబర్ 15 నుండి నవంబర్ 14 వరకు నిర్వహించనున్న ఉచిత గాలి కుంటు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమంలో పశువులకు టీకాలు వేయించి రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారుగురువారం మహమ్మదా బాద్ మండలం లింగాయపల్లి గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గాలికుంటు వ్యాధి నివారణ టీకాల శిబిరాన్ని కలెక్టర్ సందర్శించారు. పశువులకు వేసే టీకాల కార్యక్రమాన్ని ఆమె పరిశీలించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పశు సంవర్ధక శాఖ ద్వారా అన్ని గ్రామాల్లో గాలికుంటు వ్యాధి నిరోధక ఉచిత టీకాలు వేసేందుకు 52 టీమ్‌లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు తెలిపారు . జిల్లాలోని అన్ని గ్రామాల్లో పశువులకు టీకాలు వేయించాలని కలెక్టర్ పశుసంవర్ధక శాఖ అధికారులను ఆదేశించారు. అనంతరం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పరిశీలించారు.గ్రామంలో ఎన్ని ఇండ్లు మంజూరు చేశారు.ఇండ్ల నిర్మాణ ప్రగతి గురించి తెలుసుకున్నారు.జిల్లా కలెక్టర్‌తో పాటు జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి మధుసూదన్ గౌడ్,మండల,గ్రామ అధికారులు పాల్గొన్నారు.

భోజనం చేస్తున్న విద్యార్థులతో మాట్లాడుతున్న కలెక్టర్

మోడల్ స్కూల్, కళాశాలను

సందర్శించిన కలెక్టర్

గండీడ్ అక్టోబర్ 23, ప్రభాతవార్త : గండీడ్ మండలం వెన్నచేడ్ గ్రామంలోనీ తెలంగాణ మాడల్ స్కూల్, ప్రభుత్వ జూనియర్ కళాశాలను గురువారం మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి సందర్శించారు. మోడల్ పాఠశాలలో ఆస్ట్రో ల్యాబ్ ను పరిశీలించారు. ఉపాధ్యాయులతో ల్యాబ్‌లో ఉన్న టెలీస్కోప్ మరియు పలు రకాల ప్రయోగాల గురించి ఏ విధంగా ఈ లాబ్‌ను ఉయోగించవచ్చు అన్న విషయాలను ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. ఆస్ట్రో ల్యాబ్ ద్వారా శాస్త్ర సాంకేతిక ప్రయోగాల గురించి అవగాహన కల్పించి వాటి గురించి పూర్తిగా విద్యార్థులు తెలుసుకొనే విధంగా ఉపాధ్యాయులు శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. అక్కడి నుండి హెల్త్ కేర్ ల్యాబ్, ఐటి ఆర్‌సి ల్యాబ్‌ను కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థులకు ల్యాబ్‌లో అందుతున్న సదుపాయాల గురించి, కోర్సు అయిపోయిన తర్వాత వారి సర్టిఫికెట్ గురించి అడిగి తెలుసుకున్నారు. అక్కడ నుండి మధ్యాహ్నం భోజనం చేస్తున్న విద్యార్థుల దగ్గరికి వెళ్లి భోజనం ఎలా ఉంది? భోజనం మంచిగానే ఉందా? ఈరోజు మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా? అని విద్యార్థులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. మిషన్ భగీరథ త్రాగు నీరు సరిపడ రావడం లేదని కలెక్టర్‌కు విద్యార్థులు వివరించారు. మోడల్ పాఠశాల నుండి హాస్టల్ వరకు మిషన్ భగీరథ పైపులైన్ పొడిగించాలని మిషన్ భగీరథ ఎస్.ఈ.కి కలెక్టర్ సూచించారు.రంగారెడ్డి పల్లి వద్ద మిషన్ భగీరథ పైపులు డ్యామేజ్ కావడంతో 8 గ్రామాలకు 20 రోజులుగా త్రాగు నీరు సరఫరాలో ఇబ్బంది ఎదురవుతుందని గ్రామస్తులు తెలుపగా వారం రోజుల్లో సమస్య పరిష్కరించాలని సంబంధిత ఎస్.ఈ చల్మా రెడ్డి ని కలెక్టర్ ఆదేశించారు.అనంతరం క్రీడా స్థలాన్ని పరిశీలించి క్రీడలు ఆడేందుకు అనువుగా క్రీడా స్థలాన్ని ఎన్.ఆర్.ఈ.జి.ఎస్ నిధులతో క్రీడా స్థలాన్ని చదును చేయించడానికి, గ్రామం నుండి మోడల్ స్కూల్ వరకు సిసి రోడ్డును ఏర్పాటు చేయడానికి ప్రతిపాదనలు పంపాలని కలెక్టర్ సమంత అధికారులకు సూచించారు. కార్యక్రమంలో గండీడు తహశీల్దార్ మల్లికార్జున్ రావు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

హంస వాహనంపై ఊరేగిన కురుమతి స్వామి

హంస వాహనంపై ఊరేగుతున్న స్వామి

చిన్నచింతకుంట,అక్టోబరు 23 ప్రభాతవార్త : తిరు మల తిరుపతి వెంకటేశ్వర స్వామి ప్రతిరూపమైన శ్రీ కురుమతి స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా శ్రీదేవి, భూదేవి సమేత కురుమతి స్వామి హంస వాహనంపై ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. కొండపై స్వామివారి ఉత్సవ విగ్రహాలను పల్లకిలో ఉంచి ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వ హించిన అనంతరం అల్లిపురం దాసులు స్వామి వారి ప్రధానాలయం నుంచి క్షేత్రపాలకుడు శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం వరకు హంస వాహనంపై ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు ఈ కార్యక్రమంలో దేవస్థాన చైర్మన్ గోవర్ధన్ రెడ్డి పాలకమండలి సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

దళారుల ప్రమేయం లేదు

- ప్రతి ఒక్కరికీ పథకాలు అందించడమే లక్ష్యం
- ఇండ్లురాని వారు ఆందోళన చెందొద్దు
- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి
- 180 లబ్ధిదారులకు ఇండ్ల పట్టాలు అందజేత

ఇళ్ల పట్టాలు అందజేస్తున్న ఎమ్మెల్యే యెన్నం శ్రీనావాస్‌రెడ్డి

మహబూబ్‌నగర్ బ్యూరో, అక్టోబర్23,ప్రభాతవార్త: దళారులు, మధ్యవర్తుల ప్రమేయం లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందించాలన్నదే ప్రజా ప్రభుత్వం లక్ష్యం అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. మహబూబ్ నగర్ గ్రామీణ మండలానికి చెందిన చౌదర్‌పల్లి, మాచన్‌పల్లి తాండా, ఫత్తేపూర్, ఓబ్లాయిపల్లి, కోడూరు, మాచన్‌పల్లిలో నిర్మించిన డబుల్ బెడ్రూం ఇండ్ల పంపిణీ కార్యక్రమం స్థానిక జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై డ్రా ద్వారా ఎంపికైన 180మంది లబ్ధిదారులకు డబుల్ బెడ్రూమ్ ఇంటి పట్టాలను అందజేశారు. అంతకుముందు ఆయన మాట్లాడుతూ గత పదిసంవత్సరాల కాలంలో బిఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్రూం ఇండ్లను ఒక్క శాతం కూడా కట్టించి పేదలకు ఇవ్వలేదని, పేద ప్రజలకు డబుల్ బెడ్రూం ఇండ్లు ఇస్తామని ఆశ చూపించి మోసం చేసిందని ఆయన మండిపడ్డారు. కాని, ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అసంపూర్తిగా నిర్మించిన డబుల్ బెడ్రూం ఇండ్ల నిర్మాణం పూర్తి చేయుటకు రాష్ట్ర ప్రభుత్వాన్ని ఒప్పించి, తొమ్మిది కోట్ల రూపాయలు మంజూరు చేయించి, అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్రూం ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేసి, తాగునీరు, విద్యుత్ వంటి అవసరమైన మౌలిక వసతులు కల్పించామని గుర్తుచేశారు. డబుల్ బెడ్రూం ఇండ్లు రానివాళ్లు ఎట్టి పరిస్థితుల్లో ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రతి పేదవాడికి సొంతింటి కళ నెరవేర్చే బాధ్యత కాంగ్రెస్ పార్టీ తీసుకుంటుందని ఆయన హామీ ఇచ్చారు.

మొదటి ఫేజ్‌లో మహబూబ్ నగర్ నియోజక వర్గానికి 3500ఇందిరమ్మ ఇండ్లు వచ్చాయని, రెండవ ఫేజ్‌లో సైతం 3500ఇందిరమ్మ ఇండ్లు వస్తాయని,డబుల్ బెడ్రూం ఇండ్లు రాని లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని ఆయన చెప్పారు. ఈకార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, శిక్షణా కలెక్టర్ క్రిస్టినా ఇవాంజిలీన్, హౌసింగ్ పిడి వైద్యం భాస్కర్, ఆర్డీఓ నవీన్, మహబూబ్ నగర్ గ్రామీణ మండల తహశీల్దార్ బి.శ్రీనివాసులు, ఎంపిడిఓ కరుణశ్రీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ప్రతి గడపకు సంక్షేమ పథకాలు

– ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

ప్రతి గడపకు సంక్షేమ పథకాలను అందిస్తూ, ప్రజా ప్రభుత్వ పాలనలో అభివృద్ధి ఫలాలు అందరికీ అందజేస్తున్నామని గౌరవ ఎమ్మెల్యే యెన్నం పేర్కొన్నారు. మహబూబ్‌నగర్ నియోజకవర్గం, హన్వాడ మండలానికి చెందిన లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి షాదీముబారక్ చెక్కులను ఆయన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటి ఆడ కూతురు కూడా సంతోషంగా ఉండాలన్నదే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలోని ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. పేదలను కడుపులో పెట్టుకొని చూసుకుంటున్న ప్రజా ప్రభుత్వాన్ని నిండుమనసుతో దీవించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బుద్దారం సుధాకర్ రెడ్డి, హన్వాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వి.మహేందర్, టంకర కృష్ణయ్య యాదవ్, చెన్నయ్య, యాదిరెడ్డి, వెంకటయ్య, కేశవులు మరియు రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తులు తగ్గి.. ఆదాయం పెరిగి..

- ముగిసిన మద్యం వైన్ షాపుల టెండర్లు
- గత ఏడాది కంటే తగ్గిన దరఖాస్తుల సంఖ్య
- మహబూబ్ నగర్ డివిజన్‌లో 2487 టెండర్లు
- ఈనెల 27న లక్కీ డ్రా : డిపిఈఓ సుధాకర్

మహబూబ్‌నగర్ బ్యూరో, అక్టోబర్ 23 ప్రభాతవార్త: ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో మద్యం షాపుల టెండర్ల ప్రక్రియ ముగిసింది. గురువారం మహబూబ్‌నగర్ డివిజన్ లోని మహబూబ్‌నగర్ నారాయణపేట జిల్లాలు కలిపి 2487 టెండర్లు దాఖలైనట్లు డిపి ఈ ఓ సుధాకర్ తెలిపారు. అత్యధికంగా కోయిలకొండ లోని మద్యం దుకాణాలకు 52 లాకలు కాగా , మరో మద్యం షాపుకు 48 దరఖాస్తులు సమర్పించారు. అత్యల్పంగా ధన్వాడ లోని రెండు షాపులకు సంబంధించి జనరల్ దుకాణానికి 17, ఎస్సీ రిజర్వుడు వైన్ షాప్ కు సంబంధించి 14 టెండర్లు దాఖలు అయ్యాయి. జిల్లాలో గత ఏడాదితో పోలిస్తే దరఖాస్తుల సంఖ్య తగ్గినప్పటికీ ఆదాయం మాత్రం పెరిగింది. ఈ ఏడాది ప్రభుత్వం ఒక్కో దరఖాస్తుకు (టెండర్) రూపాయలు మూడు లక్షల రుసుముగా నిర్ణయించింది. ఈ క్రమంలో టెండర్ దారులు కొంత నిరాసక్తత చూపించడంతో టెండర్లపై ప్రభావం పడింది. అయితే ఆదాయంలో మాత్రం తేడా లేదు. దరఖాస్తు రుసుము పెంచడంతో ఆదాయం పెరిగింది. గత ఏడాది 35 75 దరఖాస్తులు దాఖలు కాక, ఈ ఏడాది 24 87 టెండర్లు దాఖలయ్యాయి. గత ఏడాది ఎక్సైజ్ శాఖకు 71.50కోట్లు ఈ ఏడాది (200527) కి రూ.74.61కోట్ల ఆదాయం సమకూరింది. ఈనెల27(సోమవారం)న మహబూబ్‌నగర్ నూతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో లక్కీ డ్రా ద్వారా మద్యం దుకాణాలు కేటాయించడం జరుగుతుందని డీపీఈవో సుధాకర్ తెలిపారు.

ఇటిక్యాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రికార్డులు తనిఖీ చేస్తున్న కలెక్టర్

ఆరోగ్య కేంద్రాల్లో ప్రసవాలు

పెంచేందుకు కృషి చేయాలి

గద్వాల (ఇటిక్యాల)అక్టోబర్ 23, ప్రభాతవార్త: ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రసవాల సంఖ్య పెంచేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అధికారులను ఆదేశించారు. గురువారం ఇటిక్యాల మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేయు సిబ్బంది అందరు సమయపాలన పాటించాలని, ప్రజలకు నాణ్యమైన సత్వర సేవలు అందించాలని ఆదేశించారు. ఓపీ మరియు ఐపి రోగుల వైద్య సేవలు మరింత మెరుగ్గా ఉండేలా చూడాలన్నారు. ప్రసవాల సంఖ్యను పెంచాలని, వంద శాంతం నార్మల్ డెలివరీలు చేయాలన్నారు.గర్భిణుల ఆంటీనెంటల్ (తివిది)కేర్ నమోదు ఖచ్చితంగా చేయాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు.గర్భిణీ స్త్రీలకు అవగాహన కల్పించి, అవసరమైన ఐరన్, కాల్షియం టాబ్లెట్లు సమయానికి అందించాలన్నారు.హై రిస్క్ ప్రెగ్నెన్సీ ఉన్న గర్భిణీలను గుర్తించి వారిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. గర్భిణీల పల్స్ రేట్ చెకప్, స్కానింగ్ సమయానికి జరిగేలా చూసి, వారు -మిగతా3లో..

విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవు

- విద్యార్థుల ఆహార నాణ్యతపై ప్రత్యేక దృష్టి సారించాలి
- ఆశ్రమ పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, కలెక్టర్ బాదావత్ సంతోష్

విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న జిల్లా కలెక్టర్

విద్యార్థులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే

కల్వకుర్తి, అక్టోబర్ 23 ప్రభాతవార్త: ఆశ్రమ పాఠశాల విద్యార్థుల సంక్షేమం పట్ల నిర్లక్ష్యం ప్రదర్శిస్తే ఎవరిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించ బోమని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్‌లు హెచ్చరించారు. విద్యార్థుల భవిష్యత్తు పట్ల అందరూ బాధ్యతగా వ్యవహరించాలన్నారు. కల్వకుర్తి పట్టణంలోని గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాలను ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్‌లు ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల ప్రాంగణం,తరగతిగదులు,వంటశాల,నిల్వ గదులు తదితర విభాగాలను పరిశీలించి, విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సిబ్బందిని ఆదేశించారు.విద్యార్థులు చదువుతో ఉన్నత లక్ష్యాలను సాధించాలని, జీవితంలో ముందుకు సాగేందుకు విద్యే మూలం అని సూచించారు. కలెక్టర్ ఆహార నాణ్యతను స్వయంగా పరిశీలించి, విద్యార్థినీలతో కలిసి సహపంక్తి భోజనం చేశారు.రోజువారీ మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా లేదా అని ఆరా తీశారు. ఆహార పదార్థాల నిల్వలు, పరిశుభ్రత, వంట సామగ్రి పరిస్థితి వంటి అంశాలను పూర్తిగా తనిఖీచేశారు. కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, కలెక్టర్ విద్యార్థులతో మాట్లాడుతూ విద్యార్థులతో ముఖాముఖీగా మాట్లాడి వారి సమస్యలు, అవసరాలు తెలుసుకున్నారు. విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి భవిష్యత్తులో మంచి స్థాయికి ఎదగాలని, తల్లిదండ్రులకు గౌరవం తెచ్చిపెట్టాలని సూచించారు. 10వ తరగతి ఫలితాల్లో పాఠశాల 100 శాతం ఉత్తీర్ణత సాధిస్తే లక్ష రూపాయల చొప్పున బహుమతి అందజేస్తానని స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి విద్యార్థులకు సూచించారు. సమస్యలను అధిగమించి విద్యార్థులు ఉన్నత లక్ష్యాల వైపుకు అడుగులు వేయాలని సూచించారు. విద్యార్థులకు ఎలాంటి సమస్యలు లేకుండా అన్ని వసతులు కల్పించి మెరుగైన విద్యానందించేందుకు కృషి చేయనున్నట్లు తెలిపారు. ప్రభుత్వం నుండి సరిపడా రేషన్ సరఫరా జరుగుతోంది. విద్యార్థులకు నాణ్యమైన, రుచికరమైన భోజనం అందించాలన్నారు. అలాగే వంట సిబ్బందికి బియ్యాన్ని ఒకరోజు ముందే శుభ్రం చేసి సిద్ధం చేయాలని, వంట గది పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. స్టోర్ రూమ్, కూరగాయల నిల్వ గదులను పరిశీలించి అవి కూడా చక్కగా ఉంచాలన్నారు. జిల్లా కలెక్టర్ వెంట అసిస్టెంట్ ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని యాదమ్మ, స్థానిక తహసిల్దార్ ఇబ్రహీం, పాఠశాల ప్రిన్సిపల్ వీరభద్రం, హాస్టల్ వార్డెన్ కృష్ణవేణి తదితరులు ఉన్నారు.

నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

వనపర్తి కలెక్టర్ ఆదర్శ్ సురభి

ప్రభుత్వ కార్యాలయాలకు స్థల పరిశీలన, కాలువల పరిశీలన

ధాన్యం కొనుగోలు దారులకు అవగాహన కల్పిస్తున్న కలెక్టర్

చిన్నంబావి, అక్టోబర్ 23 ప్రభాతవార్త : వరి ధాన్యం నాణ్యత ప్రమాణా లను గుర్తించేలా వరి కొనుగోలు కేంద్రం నిర్వాహకులు అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. గురువారం చిన్నంబా వి మండల పరిధిలోని దగడపల్లి రైతు వేదికలో వరి కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు మండల స్థాయిలో నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి హాజరై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎఫ్ ఏ క్యూ ప్రమాణాల ప్రకారం ఉన్న నాణ్యమైన ధాన్యాన్ని గుర్తించేలా కొనుగోలు కేంద్రం ఇంచార్జిలు అవగాహన కలిగి ఉం డాలని ఆదేశించారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు సన్న, దొడ్డు రకం వరి ధాన్యాన్ని గుర్తించడంలో తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలన్నారు. సన్న రకానికి ప్రభుత్వం రూ.500 బోనస్ ఇస్తున్న నేప థ్యంలో తప్పనిసరిగా సన్నాలను గుర్తించడం నేర్చుకోవాలన్నారు. సన్న, దొడ్డు రకాలకు వేర్వేరు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తెచ్చిన వెంటనే తేమ శాతం వివరాలు రిజిస్టర్లలో తప్పకుండా నమోదు చేయాలని ఆదేశించారు.ఖరీఫ్ 2025,26 సీజన్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ చేపట్టాలని సూచించారు. ట్రైనింగ్ తీసుకున్న ఇంచార్జిలు,ఆపరేటర్‌లు మాత్రమే సెంటర్‌లలో కనిపిం చాలని, వేరే వ్యక్తులు ఉండడానికి వీళ్లేదని ఆదేశించారు. ధాన్యంలో తాలూ తరుగు లేకుండా రైతులకు సూచనలు చేయాలని, తాలు ఏమైనా ఉంటే క్లీనింగ్ యంత్రాల ద్వారా తొలగించాలని తెలియజేయాలన్నారు. వర్షాలు వస్తే ఇబ్బందులు లేకుండా టార్పాలిన్‌లు అందుబాటులో ఉంచాలని సూచించారు.

తహసీల్దార్ కార్యాలయం కోసం స్థల పరిశీలన

చిన్నంబావి తహసిల్దార్ కార్యాలయం కోసం కలెక్టర్ స్థల పరిశీలన చేశారు. మండల కేంద్రానికి సమీపంలో ఉన్న 195 సర్వే నెంబర్ లో 19గుంటల ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించి తాసిల్దార్ కార్యాలయం ఏర్పాటుకు కావలసిన సదుపాయాలు, ఉన్నాయా లేవా అని అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా సాగునీటి కాలువల్లో నీటి ప్రవాహానికి అడ్డంగా నిర్మిస్తున్న అడ్డుకట్టల సమస్యను స్థానికులు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా వాటిని వెంటనే తొలగించాలని సంబంధిత నీటిపారుదల శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కళ్యాణ్ రావు, జిల్లా వ్యవసాయాధికారి ఆంజనేయులు గౌడ్, సివిల్ సప్లై అధికారి, కాశీ విశ్వనాథ్, డీసీఓ రాణి, తహసీల్దార్ శ్రీనివాస్, ఇతర అధికారులు ఉన్నారు.

చౌరస్తా నో రాస్తా..

- చిన్నబోయిన జడ్చర్ల నేతాజీ చౌక్
- విగ్రహం చుట్టూ బ్యానర్లు
- పూల, పండ్ల, కూరగాయలు విక్రయాలకు అడ్డాగా..
- ప్రమాదాలు జరుగుతున్నా అధికారులు కళ్లు తెరవరా..?

2

నేతాజీ విగ్రహం చుట్టూ బ్యానర్లు..

చౌరస్తా చుట్టూ పూలు, పండ్లు, కూరగాయల బండ్లు కాకుండా.. నేతాజీ విగ్రహం చుట్టూ బ్యానర్‌లు కట్టడంతో మలుపుల వద్దా అవతల వారు కనిపించకపోవడం, అక్కడే బస్సులు ఆటోలు ప్యాసింజర్ల కోసం క్యూ కట్టడంతో వాహనాదారులకు ముందుకు వెళ్లలేని పరిస్థితి.. ఎటు మళ్లాలన్నా ముందు ఉండే వాహనం వెళ్లక.. పక్కకు వెళ్దాం అంటే అవతల నుంచి వాహనం కనిపించకపోవడంతో కూడా ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయి.

రోడ్డుకు ఇరువైపులా గుంతలు,పోల్స్‌కు బ్యానర్లు..

సిగ్నల్ గడ్డ నుండి నాగసాల వరకు రోడ్‌కు ఇరువైపులా అక్కడక్కడా గుంతలు ఏర్పడ్డాయి. నాగసాలకు వెళ్లే దారిలో మలుపు వద్ద, చౌరస్తాలో, అలాగే ఏగూర్ ఆస్పత్రి ఎదుట, ఉదయ మెమోరియల్ స్కూల్‌కు మళ్లే చోట రోడ్డుకు ఇరువైపులా పెద్ద పెద్ద గుంతలు ఉన్నాయి. ఈ గుంతల వల్ల రోజు స్కూల్‌కు పిల్లలను దించడానికి వెళ్లే తల్లిదండ్రులు, టీచర్లు, పనిమీద బయటకు వచ్చేవారు ఆదమరచి ఆ గుంతల్లో పడి కిందపడితే.. వెనుక వచ్చే వాహనాల నుంచి పెద్ద ఎత్తున ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. అంతే కాకుండా అక్కడక్కడ పోల్స్‌కి చిన్న,చిన్న బ్యానర్లు కట్టడం వల్ల మళ్లే సమయంలో ప్రమాదమే.. రోడ్డుపైన వెళ్లే వారికి ఆ బ్యానర్లు ఊగుతూ అవి కంటికి, తలకు తగులుతున్నాయి. వీటి వల్ల కూడా ప్రమాదాలు జరుగుతున్నాయి.

చౌరస్తా నుండి రైల్వే స్టేషన్‌కు వెళ్లే దారి..

చౌరస్తా నుండి రైల్వే స్టేషన్‌కు వెళ్లే వారు కానీ.. అక్కడి నుండి చౌరస్తాకు వచ్చే వాళ్ళు చాలా ఇబ్బందులు ఎదురుకునే పరిస్థితి. . రోడ్ వెడల్పు చిన్నగా ఉండడంతో ప్రతి షాప్ వారు రోడ్డుని అక్రమించుకొని వాళ్ళు అమ్ముకునే మెటీరియల్ పెట్టడమే కాకుండా షాప్‌కు వచ్చే వాళ్ళు వెహికల్స్ కూడా రోడ్ పైన పార్కింగ్ చేస్తారు. దీనితో ప్రజలు రోడ్ పైన ఎటు వెళ్ళాలి అన్న కదలలేని పరిస్థితితో ఇబ్బందులు పడుతున్నారు.

ట్రాఫిక్ సిబ్బంది తొలగించిన వెల్లన ..

ట్రాఫిక్ సిబ్బంది వచ్చి రోడ్డు పైన అమ్ముకుంటున్న వారికి ఇక్కడ అమ్ముకోవడానికి వీలు లేదు. ట్రాఫిక్‌కు ఇబ్బందులు ఎక్కువగా వస్తాయని చెప్పి అక్కడ వ్యాపారాలను తొలగించిన వెల్లిన.. షరా మాములుగా పోలీసులు వెళ్లి పోయిన తరువాత మళ్లీ అక్కడే వ్యాపారాలు కొనసాగించడం జరుగుతుంది..

వెలగని విద్యుద్దీపాలు..

నేతాజీ చౌరస్తా నుంచి అటు నిమ్మబావిగడ్డ, ఇటు సిగ్నల్ గడ్డ వరకు ఉన్న కరెంటు పోల్స్ ఉన్న కొన్ని బలుపులు వెలుగుతాయి. కొన్ని వెలుగవు చౌరస్తాలోనే మెయిన్ పోల్‌కు ఉన్న బలుపులే ఒక్కటి వెలుగితే మరోకటి వెలుగదు.. రాత్రి 9.30కు చూస్తే చౌరస్తా అంతా చీకటిగా ఉంటుంది. అక్కడ మలుపు ఉన్నందున వచ్చి పోయే వెహికిల్స్ కూడా సరిగా కనిపించక ప్రమాదం జరిగిన సంగటనలు కూడా ఉన్నాయి. అక్కడే ఒక మలుపు వద్ద పెద్ద గుంత ఏర్పడింది. టూవీలర్ మీద వెళ్లే గనుక ఆ గంతలో పడితే మాత్రం కింది పడడమే కాక వెనుక వచ్చేవాహనాలు గుద్దుకొని ప్రమాదం జరిగే వీలుకూడా ఉంది.

బయపడుతున్న ప్రజలు..

ఇంటి నుంచి బయటకు శాపింగ్‌కు వెళ్లాలి అన్న ఇంటి దగ్గరకు ఆటోలు రావు.. పోనీ ఇంట్లో ఉండే బైక్, కారు తీసుకుని ఫ్యామిలితో చౌరస్తాకు రావాలంటే ట్రాఫిక్ జామ్‌తో రోడ్డు మధ్యలోనే ఇరుక్కునే పరిస్థితి.. ఒక వేళ ట్రాఫిక్ నుండి బయట పడ్డా.. తెచ్చిన వాహనాన్ని ఎక్కడ పార్క్ చేయాలన్న చాలా ఇబ్బందులు పడాల్సి వస్తుంది.. పోనీ ఎక్కడో ఒక షాపు దగ్గర ఆపి షాపింగ్ చేసి వచ్చేలోపు మన మెబైల్‌లో ట్రింగ్ .. ట్రింగ్ అంటూ ఒక మెసెజ్ .. రోడ్డుమీద కారు ఆపినందుకు 1000రూపాయలు పైన్ పడినట్లు .. దీంతో 100 రూపాయల వస్తువుకు వచ్చి 1000 రూ.ల పైన్ కట్టాల్సి వస్తుందని అదో భయం.. దీంతో ప్రజలు వాహనాలతో బయటకు రావాలంటేనే బయపడుతున్నారు.

భాస్కర్ వీడియోగ్రాఫర్, జడ్చర్ల

రోడ్లపైనే విక్రయిస్తున్న చిరువ్యాపారులను తొలగిస్తున్న పోలీసులు (ఫైల్)

- చిన్నబోయిన చౌరస్తా..
- విగ్రహం చుట్టూ బ్యానర్లు
- పూల, పండ్ల, కూరగాయలు అమ్ముకోవాడానికి అడ్డాగా..
- రోడ్డుపైనే యథేచ్చగా వ్యాపారాలు
- రోడ్డు మధ్యలో గుంతలు.. పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలు
- తమకు పట్టన్నట్లు వ్యవహరిస్తున్న మున్సిపల్, పోలీస్ శాఖాధికారులు..
- ప్రమాదాలు జరుగుతున్నా అధికారులు కళ్లు తెరవరా..?

జడ్చర్ల నేతాజీ చౌరస్తా చిన్నదే... కానీ చెప్పుకుంటూ పోతే కథ పెద్దగా ఉంటుంది. ఈ చౌరస్తా వ్యాపారాలకు, పాలిటికల్ మీటింగ్‌లకు, ధర్నాలకు అన్నింటికి అనుకూలంగా ఉంటుంది. అప్పటి తెలుగుదేశం పార్టీ స్థాపకుడు నందమూరి తారకరామారావు నుండి మొదలు పెడితే ఎంతో మంది కళాకారులు , రాజకీయ నాయకులు ఇక్కడ ఎలక్షన్లకు సంబంధించిన మీటింగ్‌లు, సభలు, సమావేశాలు, పండుగలకు సంబంధించిన స్వాగతపిలుపులు ఎన్నో కార్యక్రమాలకు ఈ నేతాజీ చౌక్‌నే ఉపయోగించుకునేవారు. అలాంటి చౌరస్తా ఇప్పుడు చిన్నబోతున్నది. నిత్యం చుట్టూ ఉండే గ్రామాల ప్రజలు పూలు, పండ్లు కూరగాయలు తెచ్చి అమ్ముకోవడానికి వస్తూ పోతూ ఉండడంతో చౌరస్తా ఎప్పుడు రద్దీగా ఉంటుంది. పండుగలు వచ్చాయంటే చాలు హైదరాబాద్‌లోని కోటిలా మారిపోతుంది.. ఏ ఊరు నుండి వచ్చిన బస్సులు కానీ షేర్ ఆటోలు అన్ని ఇక్కడే ఆపుతుంటారు.. దీనితో వేరే గ్రామాల నుండి వచ్చే వారు ఇక్కడే తాము తెచ్చుకున్న పండ్లు, పూలు , కూరగాయలు తెచ్చి అమ్ముకోవడానికి అనువుగా ఉండడంతో నేతాజీ చౌక్‌ను అడ్డాగా చేసుకొని వ్యాపారం కొనసాగిస్తున్నారు. ఇంత వరకు బాగానే ఉన్న వీరు చౌరస్తాను అడ్డాగా చేసుకోవడం వల్ల నిత్యం పని మీద వచ్చే ప్రజలకు,స్కూల్‌కు వెళ్లే విద్యార్థులు, కార్యాలయాలకు వెళ్లే అధికారులు ఇబ్బందులు పడవలసి వస్తుంది. అంతేకాకుండా పోలేపల్లి సెజ్‌లో ఎక్కువగా కంపెనీలు రావడంతో ఉపాధి అవకాశాలు మెరుగవడంతో వేరే జిల్లాలు, రాష్ట్రాల నుంచి ఎక్కువగా ఉపాధి కోసం వచ్చి ఇక్కడే నివాసాలు ఏర్పాటు చేసుకోవడంతో జడ్చర్ల పట్టణం విస్తరిస్తున్నది. పెరుగుతున్న జనాభాకనుగుణంగా రోడ్లు విస్తరణ చేయకపోవడంతో కూడా ట్రాఫిక్ సమస్యకు ప్రధాన కారణంగా చెప్పవచ్చు.

జడ్చర్ల , అక్టోబరు 23, ప్రభాతవార్త

ట్రాఫిక్ పోలీస్‌ను నియమించాలి..

ఇక్కడ ట్రాఫిక్ నియంత్రన లేక పోవడంతో ఆటోలు ఇష్టమొచ్చినట్లు రోడ్లపై ఆపుతుండడంతో ఎక్కుగా ట్రాఫిక్ జామ్ ఏర్పడుతుంది. దీంతో ప్రజలు చాల ఇబ్బందులు పడుతున్నారు.. వెంటనే ట్రాఫిక్ కానిస్టేబుల్‌ను పెట్టి సమస్యను పరిష్కరించాలి.

ప్రభాకర్, జడ్చర్ల

స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాటుచేయాలి..

రోడ్ల పైన బైకులు,ఆటోలు ఇష్టమొచ్చినట్లు నడపడం, ట్రిపుల్ రైడింగ్ చేయడం రోడ్డు ప్రమాదాలు పెరుగుతున్నాయి. మైనర్లు కూడా టూ వీలర్లు బయటికి వస్తున్నారు. నియంత్రణ బోర్డులు, అధికారుల చెకింగ్‌లు లేకపోవడంతో రద్దీగా ఉండే ప్రాంతం ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయి. వీటిని నియంత్రించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలి.

అమరవాది ప్రభు, జడ్చర్ల

విజయవంతమైన మెగా రక్తదాన శిబిరం

ఉప్పునుంతల, అక్టోబరు 23 ప్రభాతవార్త : పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా గురువారం అచ్చంపేట పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరం విజయవంతమైంది. ఈ కార్యక్రమానికి టీపీసీసీ ఉపాధ్యక్షులు, నాగర్ కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ, అచ్చంపేట డివిజన్ పోలీస్ అధికారి పల్లె శ్రీనివాసులు ముఖ్య అతిథులుగా హాజరై మెగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. లయన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో దాతల నుంచి రక్తాన్ని సేకరించారు. రక్తదానం చేసిన దాతలను అభినందిస్తూ వారికి ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ఉపాధ్యక్షుడు, నాగర్ కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ, అచ్చంపేట డివిజన్ పోలీస్ అధికారి పల్లె శ్రీనివాసులు, అచ్చంపేట సీఐ నాగరాజు, ఉప్పునుంతల ఎస్సై వెంకట్ రెడ్డి, అచ్చంపేట ఎస్సై విజయభాస్కర్ తో పాటు బలమూరు, లింగాల, సిద్దాపూర్ ఎస్ఐలు, ఉప్పునుంతల మాజీ ఎంపీపీ తిప్పర్తి అరుణ నరసింహారెడ్డి, లయన్స్ క్లబ్ సభ్యులు నరేష్, శివ, శ్రీ ఉమామహేశ్వర దేవస్థాన కమిటీ డైరెక్టర్ వాడకట్టు వినోద్, సూరం ప్రశాంత్ రెడ్డి (బిట్టు), పోల జిత్తేందర్ గుప్తా, ఉపాధ్యాయులు శ్రీనువాసులు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకోవాలి

నవాబుపేట, అక్టోబరు 23 ప్రభాతవార్త : ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల కూలీలను దృష్టిలో ఉంచుకొని వారికి ఉపాధి కల్పించే క్రమంలో గ్రామస్తులు ఎన్ఆర్ఈజీఎస్ పనులను కూలీలు సద్వినియోగం చేసుకోవాలని గురువారం నుంచి మండల పరిధిలోని అన్ని గ్రామాల నుంచి ఉపాధి హామీ పథకం ద్వారా పని చేసే పనుల కోసం ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శుల, మండల అధికారుల ఫీల్డ్ అసిస్టెంట్లు గ్రామ పెద్దల ఆధ్వర్యంలో ఉపాధి హామీ పథకం పనులను గుర్తించి తీర్మానం చేయాలని ఎంపీడీవో జయరాం నాయక్ చౌడూరు, గురుకుంట గ్రామాలలో గ్రామస్తుల, కూలీల సమక్షంలో సమావేశాలు ఏర్పాటు చేసి ఉపాధి కూలీలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి పథకం అమలు చేసి గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ప్రజలకు ఉపాధి హామీ పథకం ద్వారా పని కల్పించాలని సూచించారు. ఈ అవకాశం ఉపాధి హామీ కూలీలు సద్వినియోగం చేసుకోవాలని రైతులు తమ పోలాలలో ఉపాధి హామీని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు ఫీల్డ్ అసిస్టెంట్లు ఉపాధి హామీ కూలీలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

కిశోర బాలికల పోషణ, భద్రతపై అప్రమత్తంగా ఉండాలి

అయిజ అక్టోబర్ 23, ప్రభాతవార్త: మండల పరిధిలోని గ్రామాలలో గల కిశోర బాలికల పోషణ మరియు ఆరోగ్యం భద్రతపై గ్రామస్థాయి ఉద్యోగులు అప్రమత్తంగా ఉండాలని ఏపీఎం జయకర్ సూచించారు గురువారం మండల మహిళా సమైక్య భవనంలో ఏర్పాటుచేసిన గ్రామస్థాయి సమన్వయ కమిటీ శిక్షణ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు సూపర్వైజర్లు ఆశా కార్యకర్తలు గ్రామ పంచాయతీ కార్యదర్శులు సీసీలు మరియు మహిళా సమైక్య సభ్యులకు అవగాహన కల్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధానంగా గ్రామ స్థాయిలో ఏర్పడిన సమన్వయ కమిటీల ద్వారా 14 సంవత్సరాల నుండి 18 సంవత్సరాల వరకు గల కిషోర్ బాలికలను గుర్తించి వారి ఆరోగ్యం పోషణ విద్య భద్రత హక్కులు మరియు సమగ్ర అభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు ముఖ్యంగా బాలికల ఆరోగ్యంలో రక్తహీనత సమస్యలను గుర్తించి వారికి కావాల్సిన ఆహారంపై అవగాహన కల్పించాలని సూచించారు అలాగే బాలల సంరక్షణ చట్టాల పై బాలికల తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని తెలిపారు. కార్యక్రమంలో మండల సమైక్య అధ్యక్షులు మాసమ్మ, కార్యదర్శి జనార్దనమ్మ ,సి డి పి ఓ హేమలత ,మోడల్ జిపి ప్రాజెక్టు ఇన్చార్జి పవన్ కుమార్ సమాఖ్య సిసి సుదర్శన్ ,అకౌంటెంట్ స్వర్ణలత లు పాల్గొన్నారు.

హార్వెస్టర్లు పంట కోసేటప్పుడు బ్లోయర్ ఆక్టివ్ మోడ్‌లో ఉండాలి

ధాన్యంలో తాలు, తరుగు లేకుండా రైతులకు సూచనలు చేయాలి
కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

పెబ్బేరు,అక్టోబరు23 ప్రభాతవార్త : రైతులు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తెచ్చిన వెంటనే తేమ శాతం వివరాలు రిజిస్టర్ల లో తప్పకుండా నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ పెబ్బేరు మండల పరిధిలోని కంచిరావుపల్లి రైతు వేదికలో వరి కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు మండల స్థాయిలో నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమానికి హాజరై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తెచ్చిన వెంటనే తేమశాతం వివరాలు రిజిస్టర్లలో తప్పకుండా నమోదుచేయాలని ఆదేశించారు.ఖరీఫ్

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

2025,26 సీజన్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ చేపట్టాలని సూచించారు. ఎఫ్ ఏ క్యూ ప్రమాణాల ప్రకారం ఉన్న నాణ్యమైన ధాన్యాన్ని గుర్తించేలా కొనుగోలు కేంద్రం ఇంచార్జిలు అవగాహన కలిగి ఉండాలని ఆదేశించారు.వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు సన్న,దొడ్డు రకం వరి ధాన్యాన్ని గుర్తించడంలో తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలన్నారు.శిక్షణలో నాణ్యమైన ధాన్యాన్ని గుర్తించడం నేర్చుకున్న వారికి మాత్రమే కేంద్రాలను కేటాయించాలని, శిక్షణ పై ఆసక్తి లేని వారికి కొనుగోలు కేంద్రాలను కేటాయించవద్దని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ధాన్యంలో తాలూ తరుగు లేకుండా రైతులకు సూచనలు చేయాలని, తాలు ఏమైనా ఉంటే క్లీనింగ్ యంత్రాల ద్వారా తొలగించాలని తెలియజేయాలన్నారు. వర్షాలు వస్తే ఇబ్బందులు లేకుండా టార్పాలిన్ లు అందుబాటులో ఉంచాలని సూచించారు. ట్రైనింగ్ తీసుకున్న ఇంచార్జి లు, ఆపరేటర్‌లు మాత్రమే సెంటర్‌లలో కనిపించాలని, వేరే వ్యక్తులు ఉండడానికి వీళ్లేదని ఆదేశించారు. హార్వెస్టర్లతో మాట్లాడి పంటలో గింజ పక్వానికి వచ్చినపుడే కోతలు చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. హార్వెస్టర్లు పంట కోసేటప్పుడు బ్లోయర్ ఆక్టివ్ మోడ్లో ఉండేలా చూసుకోవాలన్నారు. సమావేశంలో జిల్లా వ్యవసాయధి కారి ఆంజనేయులు గౌడ్, సివిల్ సప్లై అధికారి, కాశీ విశ్వనాథ్, డీసీఓ రాణి, తహసీల్దార్ మురళి గౌడ్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

అనారోగ్య బాధితుడికి ఎల్ఓసి అందజేసిన ఎమ్మెల్యే మేఘారెడ్డి

వనపర్తి ప్రతినిధి,అక్టోబరు 23 ప్రభాతవార్త:అనారోగ్యంతో బాధ పడుతూ ఆర్థికంగాఇబ్బందుల్లో ఉన్న బాధితుడికి వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి గురువారం హైదరాబాదులోని తన కార్యాలయంలో ఎల్ఓసిని అందజేశారు. మండలం సవాయిగూడెం గ్రామానికిచెందిన జెనిలసాయిబాబా గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు.ఈ క్రమంలో తమకు మెరుగైన వైద్య చికిత్స చేయించుకునేందుకు ఆర్థికస్తోమత సరిపోవడం లేదంటూ ఎమ్మెల్యేనుతమకు ఆర్థికపరమైన సహాయ సహకారాలు అందించాలని వారు కోరారు. అందుకు సానుకూలంగా స్పందించిన ఆయన ప్రత్యేక శ్రద్ధ వహించి రూ.2లక్షల50వేల ఎల్ఓసి మంజూరు చేయించారు.ఆపత్కాలంలో తమకు ఆర్థిక సహాయాన్ని అందించి అండగా నిలిచిన ఎమ్మెల్యేకు బాధిత కుటుంబ సభ్యులు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేశారు.

పేదింటి ఆడబిడ్డలకు కల్యాణలక్ష్మి వరం

దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి

లబ్ధిదారులతో ఎమ్మెల్యే జీఎంఆర్

చిన్న చింతకుంట, అక్టోబరు 23 ప్రభాతవార్త : పేదింటి ఆడబిడ్డలకు కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ పథకాలు ఒక వరం లాంటి వని దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి అన్నారు. గురువారం దమగ్నాపూర్‌లోని తన స్వగృహంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 21 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి షాది, ముబారక్ చెక్కులను అందజేశారు. ప్రజా ప్రభుత్వంలో అన్ని వర్గాల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత నిస్తూ ముందుకు సాగుతున్నామని ఆయన తెలిపారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను అందిస్తామన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందిన ప్రతి ఒక్కరు ప్రజా ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు నరేందర్ రెడ్డి, ఎస్.వెంకటేష్,తహసిల్దార్ ఎల్లన్న,ఆర్ఐలు తిరుపతయ్య, అమీర్, నాయకులు గూడూరు శేఖర్, జైపాల్ రెడ్డి, జాకీర్ ఆశీర్వాదం, గౌస్, ఎస్. అశోక్ తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం నిల్వల వ్యవస్థ
పక్కాగా నిర్వహించాలి : కలెక్టర్

గద్వాల టౌన్ అక్టోబర్ 23, ప్రభాతవార్త: ధాన్యం నిల్వ వ్యవస్థ పక్కాగా నిర్వహించి, ధాన్యం ఎల్లప్పుడూ మంచి నాణ్యతతో ఉండేలా పర్య వేక్షిస్తూ ఉండాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అధికారులను ఆదేశించారు. గురువారం ఇటిక్యాల మండలంలోని స్టేట్ వేరోస్ కార్పొరేషన్ అగ్రిక ల్చర్ మార్కెట్ కమిటీలోని బఫర్ గోదామును జిల్లా కలెక్టర్ అకస్మికతనిఖీ నిర్వహించారు.ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,ధాన్యం గోదామును పరిశీలించి,ధాన్యం నిల్వవ్యవస్థ పక్కాగా,పారదర్శకంగా నిర్వహించాలని ఆదేశించారు. గోదాంలో నిల్వ ధాన్యం నాణ్యతను క్వాలిటీ మిషన్ ద్వారా జాగ్రత్తగా పరిశీలించి, నాణ్యత కలిగిన ధాన్యాన్ని మాత్రమే నిల్వ చేయాలన్నారు.మాగ్నిఫైయింగ్ గ్లాస్ ఉపయోగించి ధాన్యంలో రంగు మార్పు ఉన్నవి గుర్తించి, వాటిని నిల్వ చేయకూడదని తెలిపారు. తేమశాతంను తప్పకుండా పరిశీలించాలని ఆదేశించారు. ఓపిఎంఎస్(ఆన్లైన్ ప్యాడీ మానేజ్మెంట్ సిస్టం)లో ఎప్పటి కపుడు అప్‌డేట్ చేయాలన్నారు.గోదాం నిల్వ విధానం కూడా అన్ని ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ఉండాలని అన్నారు. జిల్లాలో దాదాపు 40 వేల టన్నుల ధాన్యం గోదాములో నిలువలుగా ఉన్నందున, ఇతర జిల్లాలకు తరలించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా హమాలీలతో మాట్లాడుతూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పౌర సరఫరాల జిల్లా మేనేజర్ విమల, టెక్నికల్ ఆఫీసర్ సుబ్బన్న, గోదాము మేనేజర్ నాగరాజు, సంబంధిత అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

నాణ్యతను పరిశీలిస్తున్న కలెక్టర్ సంతోష్

ఇందిరమ్మ లబ్ధిదారులు త్వరగా
పూర్తి చేయాలి : మార్కెట్ కమిటి చైర్మన్

ఆత్మకూర్,అక్టోబర్23,ప్రభాతవార్త:రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినటు వంటి ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలను లబ్ధిదారులు తక్షణమే పూర్తి చేసేందుకు పనులు వేగవంతం చేయాలని ఆత్మకూరు మార్కెట్ కమిటీ చైర్మన్ రహమతుల్లా ఆత్మకూరు మున్సిపల్ కమిషనర్ శశిధర్ తదితరులు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు గురువారం రోజు పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఇందిరమ్మ లబ్ధిదారుల సమీక్షసమావేశానికి వారు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి సంబంధించి కేటాయించే అటువంటి ఇండ్లను లబ్ధిదారులు పరితగతను పూర్తి చేసేందుకు స్థానిక రెవెన్యూ అధికారులు చొరవ చూపాలని ఆర్థిక సంవత్సరం ముగిసిన నేపథ్యంలో లబ్ధిదారులు ఇబ్బందులకు గురికావాల్సి వస్తుందని వారు సున్నితంగా హెచ్చరించారు. లబ్ధిదారులకు ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నప్పటికీ ఇంటి నిర్మాణాలు పూర్తి చేయడంలో జరుగుతున్న జాబితాన్ని అధికారులు నివారించాలని వారు విజ్ఞప్తి చేశారు పట్టణానికి 300 ఇండ్లు మంజూరు కాగా ఇప్పటివరకు ప్రారంభానికి నోచుకోని ఇండ్లను లబ్ధిదారులు యుద్ధ ప్రాతిపదికన చేపట్టేందుకు అవసరమైన అన్ని రకాల చర్యలు అధికారులు తీసుకోవాలని వారు సూచించారు ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మొగిలి గంగాధర్ గౌడ్ ఆత్మకూర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నలగొండ శ్రీనివాసులు ఆత్మకూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పరమేష్ తదితరులతో పాటుగా పలువురు నాయకులు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న మార్కెట్ కమిటీ చైర్మన్

సాంకేతిక విద్యను పెంపొందించుకోవాలి

ప్రధానోపాధ్యాయులు భారతి

నారాయణపేట టౌన్, అక్టోబరు 23 ప్రభాతవార్త : సాంకేతిక విద్యను పెంపొందించుకోవాలని ప్రధానోపాధ్యాయురాలు భారతి అన్నారు. గురువారము ఏబుక్ ఆన్ డిజిటల్ లర్నింగ్ పుస్తకాలు ఆరో తరగతి నుండి 9వ తరగతి వరకు విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు.ఈపుస్తకాలలో డాటా సైన్స్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ డిజిటల్ థింకింగ్, డిజిటల్ సిటిజన్షిప్ అనే అంశాలను విద్యార్థులకు తెలియజేసినచో నేటి సమాజంలో శాస్త్రరంగంలో అభివృద్ధి చెందుతారని తెలియజేశారు. విజయ మంగళమధుసూదన్ హెచ్.భానుప్రకాష్, లక్ష్మ ణ్, ప్రతాప్, నరసింహ, నిర్మలా, శశిరేఖ, శిరీష, శ్రీదేవి పాల్గొన్నారు.

స్పందించాలంటే ప్రమాదం జరగాలా?

▸▸ రోడ్డుపైనే పశువులు ▸▸ ప్రమాదాల బారిన పడుతున్న వాహనదారులు, ప్రజలు

నర్వ, అక్టోబరు23 ప్రభాతవార్త: పశువుల యజమానుల నిరక్ష్యంతో రోడ్లపై ప్రమాదాలు జరగుతున్నాయి. అయినా పశువుల యాజమానులకు పట్టింపు లేకుండా పో యింది. పశువుల యజమా నులు ప్రతి రోజూ పనులకు ముందు,పనులు ముగించిన అనంతరం వాటినిరోడ్లపైకి వదులుతున్నారు. దీంతో అవి రోడ్లపైపోట్లాడడం, పడుకోవడంతో వాహనదారులు,ప్రజలు ప్రదాదాల బారిన పడతు న్నారు. ప్రధాన రోడ్లపై పశువులు పడుకోవడంతో వేగంగా వచ్చే వాహనాలు ప్రమాదాలకు గురవుతున్నాయి. చాలా రోజులుగా పశువులు నర్వ మండల పరిధిలోని ఉందేకోడ్, మరికల్ వెళ్లే ప్రధాన రహదారిలో కన్మనూర్ గ్రామ రైతుకు చెందిన పశువులు రాత్రి పగలు అనే తేడా లేకుండా రోడ్లపై వాహనాలకు అడ్డంగా తిరుగుతున్నాయి.

గాయాలపాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నర్సిములు

బుధవారం మధ్యాహ్నం జంగంరెడ్డి పల్లితాండ శివారురోడ్డుపై ఉన్న ఆవులను టూ వీలర్ (మోటార్ సైకిల్) ఢీకొట్టంతో పైకి ఎగిరిపడి ఉందేకోడ్ గ్రామానికి చెందిన మొట్టే పెద్ద నర్సిములు (మల్టిపర్పస్) వర్కర్‌కు తీవ్ర గాయాలయ్యాయి. డ్యూటీలో భాగంగా మిషన్ భగీరథ లీకేజీ మరమత్తు కోసమని మెటీరియల్ తీసుకొని రావడానికి మరికల్‌కి వెళ్లి వస్తుండగా ఈ ప్రమాదం జరిగిందని కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తెలిపారు. తలకు బలమైన దెబ్బ తగలడంతో పరిస్థితి చాలా విషమంగా ఉండడం వల్ల హైదరాబాద్‌లోని నాసా ప్రైవేట్ ఆసుపత్రి లో చికిత్స అందిస్తున్న ట్లు నర్సిములు భార్య లక్ష్మి,కుమారుడు రాజు తెలిపారు. ఘటనపై మరికల్ పోలీస్ స్టేషన్‌లో పోలీసులకు పిర్యాదు చేసినట్లు చెప్పారు.

మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలి

దేవరకద్ర, అక్టోబరు23 ప్రభాతవార్త: మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని దేవరకద్ర మున్సిపల్ కమిషనర్ నరేష్‌బాబు అన్నారు. గురువారం దేవరకద్ర మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంను మున్సిపల్ కమిషనర్ నరేష్ బాబు ఆకస్మికంగా తనిఖీ చేశారు. పదో తరగతి తెలుగు మీడియం తరగతి గదికి వెళ్లి, విద్యార్థులతో కమిషనర్ మాట్లాడుతూ ఆహార నాణ్యత ఎలా ఉందిఅని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.గత సంవత్సరంలాగే ఈ సంవత్స రం కూడా పదో తరగతి వార్షిక పరీక్షల్లో నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలని అన్నారు. కేజీబీవీలో ఉన్న తరగతి గదులను, కంప్యూటర్ ల్యాబ్, వంట గదులను, స్టోర్ రూమ్‌లను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాల ఉపాధ్యాయ బృందం, అధికారులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి అండర్ -17 ఎస్జీఎఫ్ కబడ్డీ పోటీలు

మద్దూరు, అక్టోబరు 23 ప్రభాతవార్త : నారాయణపేట జిల్లా మద్దూరు మండల పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో నేడు పాఠశాల హెచ్ఎం నవిత అధ్యక్షతన 69వ స్కూల్ గేమ్స్ జిల్లా స్థాయి అండర్ 17 బాల బాలికల కబడ్డీ టోర్నమెంట్ విజయవంతంగా ప్రారంభించినట్లు ఫిజికల్ డైరెక్టర్ వెంకటప్ప తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా స్కూల్ సెక్రెటరీ శ్రీనివాస్ రెడ్డి హాజరై జిల్లా స్థాయి టోర్నమెంట్ మద్దూరులో నిర్వహించడం అభినందనీయమని అన్నారు. నారాయణపేట జిల్లా విద్యార్థులు తెలంగాణలో ఛాంపియన్స్‌గా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడా అభివృద్ధి అధికారి వెంకటేష్ శెట్టి పాల్గొన్నారు. ఈ టోర్నమెంటులో జిల్లాలోని 12 మండలాలు పాల్గొనగా బాలికలలో దామరగిద్ద మొదటి బహుమతి, కృష్ణ రెండో బహుమతి, బాలుర విభాగంలో ధన్వాడ ప్రథమ బహుమతి, దామరగిద్ద ద్వితీయ బహుమతి సాధించారు. బాలుర విభాగంలో ధన్వాడ ప్రథమ బహుమతి, దామరగిద్ద ద్వితీయ బహుమతి సాధించారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ సుగుణమ్మ వ్యాయామ ఉపాధ్యాయులు నర్సింహులు, బాలరాజ్, అనంతసేన, రామకృష్ణ, సాయినాథ్, రవికుమార్, విష్ణువర్ధన్, నర్సింలు, బసంత్ రెడ్డి, రాజేశ్వరి, కృష్ణవేణి, మీనా కుమారి, రేణుక, బీరప్ప, రమేష్, సీనియర్ ఉపాధ్యాయులు రఘుచారి, సూర్యప్రకాష్ మొదలగువారు పాల్గొన్నారు.

బాలబాలికలు క్రీడలపై ఆసక్తిని పెంచుకోవాలి

లింగాల అక్టోబర్ 23 ప్రభాతవార్త: బాలబాలికలు ప్రాథమిక దశ నుంచే క్రీడలపై ఆసక్తి పెంచుకొని తమకు ఇష్టమైన క్రీడల్లోరాణించాలని మండల విద్యాధికారి బషీర్ అహ్మద్, జిల్లా క్రీడల యువజన శాఖ అధికారి సీతారాం నాయక్ అన్నారు. గురువారం లింగాల మండల పరిధిలోని అంబట్ పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో కబడ్డీ అండర్ 17 క్రీడలను వారు ప్రారంభించారు. నాగర్ కర్నూలు జిల్లాలోని 20 మండలాలకు చెందిన 450 విద్యార్థినీ విద్యార్థులు క్రీడల్లో పాల్గొన్నారు. మండల విద్యాధికారి బషీర్ అహ్మద్, జిల్లా క్రీడల యువజన శాఖ అధికారి సీతారాం నాయక్ మాట్లాడుతూ ప్రతిభ కనబర్చి ఎంపికైన విద్యార్థిని విద్యార్థులను ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలోని నారాయణపేటలోని మద్దూరుమండలంలో నిర్వహిస్తున్న క్రీడల్లో పాల్గోంటారని తెలిపారు.పాఠశాల స్థాయి నుంచి విద్యార్థులు క్రీడల పట్ల అవగాహన మక్కువ కలిగేలా ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు తీర్చిదిద్దాలని ఆయన అన్నారు. అంబట్ పల్లి క్రీడా మైదానంలో నిర్వహించిన జిల్లాస్థాయి అండర్17లో బాలుర విభాగంలో ప్రథమ స్థానంలో పెద్దకొత్తపల్లి, ద్వితీయ స్థానంలో నాగర్‌కర్నూల్ టీమ్‌రాణించి బహుమతి గెలుపొందారు. బాలికల విభాగంలో కల్వకుర్తి ప్రథమ స్థానం, తిమ్మాజీపేట మండల టీమ్ ద్వితీయ స్థానంలో రాణించి బహుమతిని కైవసం చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో జిహెచ్‌ఎంల జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి,పాఠశాల ప్రధానోపాధ్యాయులు నిరంజన్, యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆర్.కృష్ణ, జిల్లా ఎస్జీఎఫ్ సెక్రటరీ పాండు, యుటిఎఫ్ మండలధ్యక్షులు నర్సింహాలు,ఆయా పాఠశాలల పిడిలు,పిఈటీలు పాల్గొన్నారు.

జాతీయ నాయకుల స్ఫూర్తితో పని చేయాలి

ఆత్మకూర్ అక్టోబర్ 23, ప్రభాతవార్త: స్వతంత్ర భారతదేశ కోసం పోరాటం చేసి అసువులు బాసిన జాతీయ నాయకుల ఆశేస్ఫూర్తితో రాష్ట్రంలో మైనార్టీ సోదరులు పనిచేయాలని ఆవాస్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు ఎండి జబ్బార్ పిలుపునిచ్చారు. స్వాతంత్ర సమరంలో అసువులు బాసిన జిల్లా ఖాన్ 125వ జయంతిని పురస్కరించుకొని మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలో జరిగిన జయంతి ఉత్సవాలకుఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర సమరంలో ఏమాత్రం పాల్గొనని ఆర్ఎస్ఎస్ నేడు నిజమైన దేశభక్తులమంటూ ప్రచారం చేసుకుంటూ దేశవ్యాప్తంగా మైనార్టీ సోదరులపై దాడులకు పూనుకుంటుందని ఆయన ఆందోళన వెలిబుచ్చారు. స్వతంత్ర భారతదేశ కోసం పోరాటాలు నిర్వహించి తెల్ల దొరల చేతిలో 27 సంవత్సరాలకే ఉరి తీయబడిన పష్పాజిల్లా ఖాన్ ఆసియాస్ఫూర్తితో మైనార్టీలు పనిచేస్తూ దేశ రక్షణ కోసం తమవంతు కంకణబద్దులు కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. దేశవ్యాప్తంగా మతోన్మాదాన్ని రెచ్చగొట్టి రాజకీయ పబ్బం గడుపుకుంటున్న నరేంద్ర మోడీ ప్రభుత్వానికి తగిన విధంగా బుద్ధి చెప్పేందుకు మైనారిటీ సోదరులు వామపక్ష భావజాలం కలిగిన ప్రజాతంత్ర వాదులకు మద్దతు పలికి జాతీయ నాయకుల ఆశయాల సాధనకు ఉద్యమించాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమానికి సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆర్యన్ రమేష్ అధ్యక్షత వహించగా ఆత్మకూరు సిపిఎం మండల కార్యదర్శి ఎస్‌రాజు మైనార్టీ నాయకులు గయాసుద్దీన్, భారతీయుడు పాల్గొన్నారు.

జగదీష్ కుటుంబానికి బొలెరో యూనియన్ ఆర్థిక సాయం

నవాబ్ పేట, అక్టోబరు 23 ప్రభాతవార్త: మొన్న బుధవారం మధ్యాహ్నం విద్యుత్ అగాదానికి గురై మరణించిన మండల పరిధిలోని ఎన్మన్‌గండ్లకు చెందిన సాకలి జగదీష్ కుటుంబానికి, బొలెరో డ్రైవర్, యాజమాన్య యూనియన్ సభ్యుల ఆధ్వర్యంలో మృతుని భార్య లావణ్యకు వారి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ రూ.45 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగదీష్ గ్రామస్తులతో సభ్యులతో కలుపుగోలుగా ఉండేవాడని అందరితో సరదాగా గడిపే వాడని వృత్తిపరంగా బొలెరో వాహనం నడుపుతూ కుటుంబాన్ని పోషించేవాడని అతని మరణ వార్త గ్రామస్తులను తోటి స్నేహితులను తీవ్ర మనస్తాపానికి గురిచేసిందని ఈ సంఘటన జీర్ణించుకోలేకపోతున్నామని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. మృతుడు జగదీష్‌ని తలచుకొని కన్నీరు మున్నీరయ్యారు. సాకలి కృష్ణయ్యకు జగదీష్ ఏకైక కుమారుడు. మృతుడికి భార్య ఇద్దరు మగ పిల్లలు ఉన్నారు. చిన్న వయసులోనే భర్త చనిపోవడం, అతని మరణంతో కుటుంబ బంధువులు, స్నేహితుల శోకంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలి

ఖిల్లాగణపురం అక్టోబర్23, ప్రభాతవార్త: ప్రభుత్వం కొనుగోలు చేసే ధాన్యం కొనుగోలు కేంద్రాల లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని జిల్లా అదనపు కలెక్టర్ కీమ్యా నాయక్ అన్నారు గురువారం మండల కేంద్రంలోని రైతు వేదికలో వరి కొనుగోలు కేంద్రాల నిర్వహకులకు మండల స్థాయిలో నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమానికి ఆయన హాజరై పలు సూచనలు చేశారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు కావాల్సిన అన్ని మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహికులు సన్నవి దొడ్డు రకం వరి ధాన్యాన్ని గుర్తించడంలో అవగాహన కలిగి ఉండాలన్నారు అకాల వర్షాలు వస్తే ఇబ్బందులు లేకుండా రైతులకు తార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని సూచించారు ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే నిర్దేశించిన మిల్లులకు తరలించాలని చెప్పారు. గన్ని బ్యాగులు ధాన్యానికి సరిపోయినవి అందుబాటులో ఉంచుకోవాలనిసూచించారు.జిల్లా సివిల్ సప్లై డిఎం జగన్ పిఎసిఎస్ అధ్యక్షులు మురళీధర్ రెడ్డి ఉపాధ్యక్షులు రాజు మండల వ్యవసాయ అధికారి మల్లయ్య ఇతర అధికారులు పాల్గొన్నారు.

బార్డర్ చెక్ పోస్టులు ఏర్పాటు

నారాయణ పేట, అక్టోబరు23 ప్రభాతవార్త: ఖరీఫ్ సీజన్ సంద ర్భంగా ఇతర రాష్ట్రాల నుండి నారాయణపేట జిల్లాలోకి వరి ధాన్యం రాకుండా జిల్లా పరిధిలో ఆరుబోర్డర్ చెక్ పోస్టులు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ డా. వినీత్ తెలిపారు. పోలీసు, రెవెన్యూ అధికారులు అప్రమత్తంగా ఉండి వాహనాలను పకడ్బందీ గా తనిఖీ చేయాలని ఆయన ఆదేశించారు.ఈ చెక్ పోస్టులు జలాల్పూర్ కానుకుర్తి, కృష్ణబ్రిడ్జ్, చేగుంట, ఉజ్జల్లి, సమస్తాపూర్ వద్ద ఏర్పాటు చేశారు. అలాగే పిడిఎస్ రైస్ ఇతర రాష్ట్రాలకు తరలించకుండా కఠినంగా తనిఖీలు చేయాలని సూచించారు. పక్క రాష్ట్రాల నుండి ధాన్యం కొనుగోలు చేయరాదని ప్రజలకు వ్యాపారు లకు హెచ్చరిక జారీ చేశారు. వాహనాల తనిఖీ వివరాలు రిజిస్టర్ లో నమోదు చేయాలని అధికారులు ఆదేశించారు.

ప్రభుత్వ కళాశాలలో పనులు వేగవంతం చేయాలి

వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి, అక్టోబరు23 ప్రభాతవార్త: ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మెరుగైన మౌలిక సదుపాయాల కల్పన, ఇతర మరమ్మత్తుల కోసం ప్రభుత్వం కేటాయించిన నిధులను సద్వినియోగం చేసుకొని పనులను వేగంగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్‌సురభి ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ అన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపల్స్‌తో సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మెరుగైన మౌలిక సదుపాయాల కల్పన, ఇతర మరమ్మత్తుల కోసం ప్రభుత్వం కేటాయించిన నిధులను సద్వినియోగం చేసుకొని పనులను వేగంగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ ఏడాది చివరి కల్లా అన్ని జూనియర్ కళాశాలల్లో మౌలిక సదుపాయాలకు సంబంధించిన రిపేర్ పనులు పూర్తి చేసుకోవాలని సూచించారు. ఎన్నికల కోడ్ రావడానికి ముందే పనులను ప్రారంభించుకోవాలని సూచించారు. అదే విధంగా కలెక్టర్ మాట్లాడుతూ కళాశాలలో విద్యార్థులకు మనోధైర్యాన్ని నింపడం కూడా మన బాధ్యత అని, అప్పుడప్పుడు విద్యార్థులతో ఇంటరాక్షన్ అయ్యి ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించాలని గుర్తు చేశారు. చిన్న చిన్న విషయాలకు విద్యార్థులకు

ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌తో సమావేశమైన జిల్లా కలెక్టర్

కృంగిపోకుండా వారిలో కమ్యూనికేషన్ స్కిల్స్, కాన్ఫిడెన్స్ పెంపొందించాలన్నారు. కేవలం పాఠాలే కాకుండా మానసిక ఆత్మస్థైర్యాన్ని పెంపొందించడం కూడా కీలకమని గుర్తు చేశారు. అపార్ ఐడి జనరేషన్ విషయంలో కూడా వేగంపెంచాలని కలెక్టర్ ప్రిన్సిపల్స్‌కి ఆదేశించారు. డ్రాప్ అవుట్స్ విషయంలో కూడా ఫాలోఅప్ చేసి విద్యార్థులు కళాశాలలకు వెళ్లే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఇక జిల్లాలో ఇంటర్ బోర్డు పరీక్షల్లో ఈ ఏడాది మంచిఫలితాలు సాధించే విధంగావెనుకబడిన విద్యార్థుల కు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో డిఐఈఓ అంజయ్య, డీఈఓ అబ్దుల్ ఘని, డిఎంహెచ్ఓశ్రీనివాసులు,ఈడబ్ల్యుఐడీసీ ఇంజనీరింగ్ అధికారులు, ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపల్స్ పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలకు నాణ్యమైన పత్తి తీసుకురావాలి

- జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

ఊట్కూర్, అక్టోబరు23 ప్రభాతవార్త: ఊట్కూర్ మండల పరిధిలోని నిడుగుర్తి గ్రామ రైతు వేదికలో పత్తి రైతులకు కపాస్ కిసాన్ యాప్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులు పత్తిని బాగా ఎండ బెట్టి, తేమ శాతం 8నుండి 12మధ్యలో ఉండేలా తీసుకురావాలని సూచించారు. 8శాతం తేమ ఉన్న పత్తికి రూ.8110 మద్దతు ధర లభిస్తుందని, ప్రతి అదనపు శాతం తేమకు రూ.81 చొప్పున ధర తగ్గుతుందని వివరించారు.అలాగే ఏఈఓలాగిన్‌లో రైతుల మొబైల్ నంబర్లు తప్పనిసరిగాఅప్‌డేట్ చేసుకోవాలని, రైతుబంధు లాగిన్‌లో ఉన్న మొబైల్ నంబర్ ద్వారా స్లాట్ బుకింగ్ సులభంగా చేసుకోవచ్చని తెలిపారు.ఈ విధానం రైతులకు అమ్మకాలు సుల భతరం చేసేందుకు తీసుకున్న నిర్ణయమని కలెక్టర్ పేర్కొన్నారు.

అవగాహన సదస్సులో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆమె కోరారు. సదస్సులో వరి కొనుగోలు సంబంధిత మార్గదర్శకాలపై కూడా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి జాన్ సుధాకర్, మండల తహసీల్దార్ చింత రవి, మండల వ్యవసాయ అధికారి గణేష్ రెడ్డి, ఎంపీడీవో, వ్యవసాయ విస్తరణ అధికారి ప్రశాంతి, రైతులు పాల్గొన్నారు.

భూభారతి పెండింగ్ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

■ నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

కల్వకుర్తి, అక్టోబర్ 23 ప్రభాతవార్త: భూ భారతి పెండింగ్ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ బాదావత్ సంతోష్ అధికారులను ఆదేశించారు. గురువారం కల్వకుర్తి ఆర్డీవో కార్యాలయాన్ని నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలో భాగంగా భూభారతి పోర్టల్‌లో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులపై, కల్వకుర్తి రెవెన్యూ డివిజన్ పరిధిలోని ప్రతి మండలంలో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల సంఖ్య, వాటి పరిష్కార స్థితి, కారణాలు, మరియు అధికారులుతీసుకున్న చర్యలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. కల్వకుర్తి ఆర్డీఓ కార్యాలయ పరిధిలో వెల్దండ, ఊర్కొండ, కల్వకుర్తి మండలాల పరిధిలో మండలాల వారీగా పెండింగ్లో ఉన్న దరఖాస్తులను వివరాలను ఆర్డీఓ జనార్దన్ రెడ్డిని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ భూములు, దేవాదాయ భూముల వివరాల రికార్డులను కలెక్టర్ పరిశీలించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయ రికార్డులను పరిశీలిస్తూ, భూములకు సంబంధించిన డిజిటల్ రికార్డుల్లో లోపాలు లేకుండా ఉండాలని, భూస్వాముల వివరాలు ఖచ్చితంగా నమోదు చేయాలని సూచించారు. ప్రభుత్వ భూములు, ప్రైవేట్ భూములు, మరియు వివాదాస్పద భూముల రికార్డులు స్పష్టంగా ఉండేలా చూసుకోవాలని, ఏదైనా గందరగోళం లేదా అస్పష్టత ఉంటే వెంటనే దానిని సరిచేయాలని సూచించారు. ఆయన రెవెన్యూ సిబ్బంది, ఆర్డీఓ, తహసీల్దార్లు, వీఆర్ఓలందరూ భూభారతి చట్టంలోని ప్రతీ మాడ్యూల్‌పై పూర్తిగా అవగాహన కలిగి ఉండాలని తెలిపారు.

ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, క్షేత్రస్థాయిలో సాక్ష్యాధారాలు సేకరించి నిర్ణయాలు తీసుకోవాలని ఆదేశించారు. రైతులు లేదా పౌరులు సమర్పించిన భూమి సంబంధిత దరఖాస్తులను నిర్లక్ష్యం చేయకుండా, పారదర్శకంగా పరిష్కరించాలన్నారు. సాదాబైనామా (పట్టాదారుల హక్కుల నిర్ధారణ), పీ.ఓ.టీ వంటి దరఖాస్తుల పరిశీలనను ప్రాధాన్యంగా తీసుకోవాలని, వాటిపై సమయానికి చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు.కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ భూభారతి చట్టం ప్రవేశపెట్టిన ప్రధాన ఉద్దేశ్యం ప్రజలభూమి సమస్యలను వేగంగా, న్యాయంగా పరిష్కరించడమని గుర్తు చేశారు. ప్రభుత్వం రెవెన్యూ సదస్సుల ద్వారా ప్రజలనుండి భూమి సంబంధిత అర్జీలు స్వీకరించి వాటిని ఆన్‌లైన్‌లో నమోదుచేసే విధానాన్ని అమలు చేస్తోందని చెప్పారు. భూమి వివాదాలు లేకుండా జిల్లా రికార్డులు సక్రమంగా ఉండేలా నిరంతరం పర్యవేక్షణ చేయాలని ఆయన సూచించారు.భూభారతి వ్యవస్థ పనితీరును ప్రజలకు వేగంగా సేవలు అందించడంలో సహాయపడతాయని కలెక్టర్ అభిప్రాయపడ్డారు.

భూత్పూర్‌లో లబ్ధిదారులకు చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే జీఎంఆర్

భూత్పూర్,అక్టోబర్ 23,ప్రభాతవార్త: దేవరకద్ర ఎమ్మెల్యే గవినోళ్ల మధుసూధన్‌రెడ్డి(జీఎంఆర్) గురువారం భూత్పూర్ మండల పరిషత్ కార్యాలయంలో గురువారం కల్యాణలక్ష్మి,షాదీముబారక్ పథకం కింద లబ్ధిదారులైన భూత్పూర్ పట్టణ,రూరల్ ప్రాంతాల్లోని దాదాపు 35 మంది మహిళలకు చెక్కులు అందజేశారు. కల్యాణలక్ష్మి,షాదీముబారక్ కింద ఒక్కొక్కరికి రు.లక్షా 116లు పంపిణీ చేస్తారని పేర్కొన్నారు. అమిస్తాపూర్‌కు చెందిన ఎస్టీ మహిళలు నలుగురికి,ఒక మైనార్టీ మహిళ మొత్తం ఐదుగురికి, అన్నాసాగర్‌కు చెందిన ఎస్సీ ఒకరికి,గోప్లాపూర్‌కు చెందిన ఎస్సీ ,ఎస్టీ మహిళలు ఒక్కొరి చొప్పున,భూత్పూర్‌కు చెందిన ఒక ఎస్సీ ,ఎస్టీలకు ముగ్గురికి,మైనార్టీ మహిళలకు నలుగురికి మొత్తం 8మందికి,కరివెనకు చెందిన ఎస్టీ మహిళలు నలుగురికి, కొత్త మొల్గరకు చెందిన మైనార్టీ మహిళ ఒకరికి,కొత్తూరుకు చెందిన ఇద్దరు ఎస్టీ మహిళలకు,హస్నాపూర్‌కు చెందిన ఎస్టీ,ఎస్సీ మహిళలకు ఒక్కొరి చొప్పున,మద్దిగట్లకు చెందిన ఎస్టీ,మైనార్టీ మహిళ ఒక్కొరి చొప్పున,రావులపల్లికి చెందిన మైనార్టీ మహిళ ఒకరికి, పోతులమడుగుకు చెందిన నలుగురు ఎస్సీ మహిళలకు,తాటిపర్తికి చెందిన ఇద్దరు మైనార్టీ మహిళలకు వెల్కి చర్లకు చెందిన ఒక ఎస్సీ మహిళ మొత్తం 9ఎస్సీ,16ఎస్టీ,10మైనార్టీ మొత్తం 35మంది లబ్ధిదారులకు రు.35లక్షల 4వేల 60ల విలువ చేసే చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు.ఎమ్మెల్యే జీఎంఆర్ మాట్లాడుతూ

పేదల సంక్షేమమే తమ ప్రభుత్వ ధ్యేయమని అన్నారు.సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం సమాజంలోని అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసంపాటు పడుతోందన్నారు. ఈ కార్యక్రమంలోతహసిల్దార్ కిషన్‌నాయక్,ఎంపీడీఓ శ్రీదేవి, మున్సిపల్ కమిషనర్ నూరుల్ నజీబ్,డీటీ గీతతో పాటు పార్టీ నాయకులు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు లిక్కి నవీన్‌గౌడ్,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కేసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి,మాజీ ఎంపిపి కదిరే శేఖర్‌రెడ్డి,జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు మందడి నర్సింహ్మారెడ్డి, పార్టీ భూత్పూర్ మండల ప్రధాన కార్యదర్శి లిక్కి విజయ్‌గౌడ్, మండల మహిళాకాంగ్రెస్ అధ్యక్షురాలు పద్మమ్మ,మండల కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు నర్సింహులు,మండల కాంగ్రెస్ ఎస్టీ సెల్ అధ్యక్షుడు హరియా నాయక్‌లతో పాటు నాయ కులు మాసగౌడ్, వెంకటేష్,నర్సింహులు,రవీందర్‌రెడ్డి,వడ్డె శ్రీనివాసులు,కెండ్యాల రాజేష్,దెంది లక్ష్మికాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

14వ విడత సామాజిక తనిఖీపై మండల స్థాయిలో ప్రజా వేదిక

ఉప్పునుంతల,అక్టోబరు23 ప్రభాతవార్త: మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం మండలంలో 01.04.2024 నుంచి 31.03.2025 వరకు జరిగిన పనులపై 14 వ విడత సామాజిక తనిఖీ పై గురువారం మండల స్థాయిలో ప్రజా వేదిక నిర్వహించారు. మండలంలో 27 గ్రామ పంచాయతీలో గ్రామ పంచాయతీల వారీగా ఈనెల 11 నుంచి 22వ వరకు సామాజిక తనిఖీలు నిర్వహించారు. అనంతరం ఆయా గ్రామ పంచాయతీలలో గ్రామసభ నిర్వహించారు. గ్రామస్థాయిలో నిర్వహించిన సామాజిక తనిఖీలు గుర్తించిన అంశాలపై ప్రజా వేదికలో చదివి వినిపించారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద మండలంలో 555పనులకు గాను 5 కోట్ల 11 లక్షల 93వేల 259 రూపాయలు ఖర్చు చేసినట్లు నివేదికలో సమర్పించారు. వీటిలో కూలీల వేతనాలగాను 4 కోట్ల 88 లక్షల 80 వేల 879 రూపాయలు ఖర్చు చేయగా, సామాగ్రి కింద 23 లక్షల12 వేల 380 రూపాయలు ఖర్చు చేసినట్లు అధికారులు నివేదికలో సమర్పించారు. అదేవిధంగా పంచాయతీరాజ్ పనులకుగాను 28 పనులకు కూలీల వేతనాలగాను7230 ఖర్చు చేయగా, సామాగ్రి కింద 1కోటి1లక్ష 39వేలు ఖర్చు చేసినట్లు అధికారులు వెల్లడించిన నివేదికపై గ్రామస్థాయిలో పంచాయతీల వారీగా సామాజిక తనిఖీలు నిర్వహించారు.తుది నివేదికపై మండలస్థాయిలో ప్రజా వేదిక నిర్వహించారు.ఈ ప్రజా వేదిక కార్యక్రమంలో అదనపు డిఆర్‌డిఓ రాజేశ్వరి,ఎంపిడిఓ మోహన్‌లాల్, ఎపిడి శ్రీనివాసులు, సీనియర్ క్వాలిటీ కంట్రోరల్ అరవింద్ రెడ్డి, కృష్ణారావు, మండల పంచాయతీ అధికారి వెంకటేష్, పిఆర్ ఎఇ మహేష్, ఎస్టియంఅజమ్, ఎస్ఆర్‌పి గంగరాజ్, ఎపిఓ పర్వతాలు, సుదర్శన్, టెక్నికల్ అసిస్టెంట్లు, కంప్యూటర్ ఆపరే టర్లు, గ్రామస్థాయిలో నిర్వహించిన సామాజిక తనిఖీ బృందం, ప్రజలు పాల్గొన్నారు.

బినామీ వ్యవస్థను రూపుమాపేందుకు ప్రణాళిక తయారు చేయాలి : అదనపు డిఆర్‌డిఓ రాజేశ్వరి

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో బినామీ వ్యవస్థను రూపుమాపేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అదనపు డిఆర్డిఓ రాజేశ్వరి సూచించారు. మండలంలో జరిగిన సామాజిక తనిఖీ ప్రజావేదిక కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. గ్రామ పంచాయతీల వారీగా 2026,27 సంవత్సరానికి ప్రణాళిక తయారు చేయాలని, జాబ్ కార్డు కలిగిన ప్రతి కుటుంబాన్ని ఈ కేవైసీ చేయించాలని, ఇందిరమ్మ ఇండ్ల పథకంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కల్పిస్తున్న వసతుల పట్ల అవగాహన కల్పిస్తూ 90 రోజులకు పని దినాలు కల్పించడం జరుగుతుందని ఆమె సూచించారు.మండలంలో జరిగిన తనిఖీలు రికవరీ,



దేవరకద్ర మున్సిపాలిటీకి మహర్దశ

దేవరకద్ర మున్సిపాలిటీకి రూ. 19 కోట్ల ఎనిమిది లక్షల విధులు మంజూరు

దేవరకద్ర, అక్టోబరు 23 ప్రభాతవార్త: దేవరకద్ర మున్సిపాలిటీ అభివృద్ధికి కంకణం కట్టుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఒప్పించి, నిధులు తెచ్చిన సందర్భంగా దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డికి దేవరకద్ర నియోజకవర్గ నాయకులు, దేవరకద్ర మున్సిపాలిటీ నాయకులు, కార్యకర్తలు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ సందర్భంగా దేవరకద్ర మున్సిపాలిటీ అభివృద్ధి కోసం రూ.18కోట్ల నిధులు, మూడా నుంచి ఒక కోటి 8 లక్షల రూపాయలు మంజూరు చేశారు. మొత్తానికి 19 కోట్ల 8 లక్షల రూపాయలు మంజూరు చేయించిన ఘనత దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డికే దక్కుతుందన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలో డిగ్రీ కాలేజ్ ఏర్పాటు చేశారు. 100 పడకల హాస్పిటల్‌నిర్మాణానికి శంకుస్థాపన చేసిపనులు ప్రారంభించారు.అదేవిధంగా కోర్టు కార్యకలాపాలు ప్రారంభించి, త్వరలో ప్రారంభోత్సవం నిర్వహించబోతున్నారు. పారిశ్రామికంగా వెనుకబడిన దేవరకద్ర నియోజకవర్గాన్ని అన్ని రంగాల అభివృద్ధి చేసి, పరిశ్రమలను నెలకొల్పి, యువతకు ఉపాధి కల్పించాలన్న ఉద్దేశంతో బ్రహ్మోస్ మిస్సెల్ తయారీ యూనిట్ సంబంధించి అధికారుల స్థల పరిశీలన చేశారు. ఇలా దేవరకద్ర మున్సిపాలిటీ అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దిన ఘనత దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డికే దక్కుతుందని దేవరకద్ర నియోజకవర్గ నాయకులు, మున్సిపాలిటీ నాయకులు, కార్యకర్తలు అన్నారు.

గోవుల స్మగ్లింగ్‌పై నిగ్గు తేల్చాలి

నారాయణపేట టౌన్, అక్టోబరు23 ప్రభాతవార్త: తెలంగాణలో విచ్చలవిడిగా కొనసాగుతున్న గోవుల స్మగ్లింగ్, జంతువుల అక్రమ రవాణాపై పోలీసులు కఠినంగా వ్యవహరించాలని విశ్వ హిందూ పరిషత్ రాష్ట్ర ప్రచార ప్రముఖ్ పగడాకుల బాలస్వామి డిమాండ్ చేశారు. బుధవారం భాగ్యనగర్ శివారు ప్రాంతంలోని ఘట్కేసర్ దగ్గర గో రక్షకుడిపై కాల్పులకు తెగబడిన ఇబ్రహీం, అతడి ముఠాపై కఠిన చర్యలు తీసుకోవాలని గురువారం ఆయన ఓ పత్రిక ప్రకటన విడుదల చేశారు. గో రక్షకుడిని చంపేందుకు అత్యంత సమీపంలో నుంచి కాల్పులకు దిగిన గోవుల స్మగ్లర్ ఇబ్రహీంను వెంటనే పట్టుకొని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఇబ్రహీం వెనుక ఉన్న ముఠాను, వారి వివరాలను వెంటనే బయటపెట్టాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో జిహాదీ మూకలు అత్యంత క్రూరంగా వ్యవహరిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. మారణాయుధాలు చేతపట్టుకుని తిరుగుతున్నప్పటికీ పోలీస్‌యంత్రాంగం తగు రీతిలో స్పందించడం లేదని ఆరోపించారు. గోహంతకులు ఎంతటి వారైనా బుద్ధి చెప్పాలని ఆయన పోలీసులను డిమాండ్ చేశారు. హిందువుల మనోభావాలను గాయపరుస్తూ గోహత్యలకు పాల్పడుతున్న వ్యక్తులను కఠినంగా శిక్షించాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో గోహత్య నిషేధ చట్టం కఠినంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఓటు బ్యాంకు రాజకీయాలకు స్వస్తిపలికి.. ఇబ్రహీం, అతని వెనకాల ఉన్న గ్యాంగ్‌ను పట్టుకోవాలన్నారు. నగరంలో, రాష్ట్రంలో వారి వెనకాల ఉన్న శక్తులను గుర్తించి చట్టపరమైన శిక్ష చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

26,27న మహబూబ్‌నగర్‌లో రాష్ట్ర మహాసభలు

జడ్చర్ల, అక్టోబరు 23, ప్రభాతవార్త: మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలో అక్టోబర్ 26,27 తేదీల్లో జరిగే తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర 4వ మహాసభలు సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు చుక్కరాములు హాజరవుతారని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి తెలుగు సత్తయ్య తెలిపారు. గురువారం జడ్చర్లలోని కావేరమ్మపేట మెడికల్ సెంటరులో గోడపత్రిక విడుదల చేశారు. పారితో షకాల పేరుతో ఫిక్స్‌డ్ వేతనం ఇవ్వకుండా ప్రభుత్వాలు ఆశలతో వెట్టి చాకిరి చేయించుకుంటున్నారని, సుప్రీంకోర్టు సూచనల మేరకు రూ.26,000 ఇవ్వాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర మహాసభలు సందర్భంగా ప్రదర్శన భారీ బహిరంగ సభ ను జయప్రదం చేయాలని ఆశావర్కర్స్‌కు పిలుపునిచ్చాము, అనంతరం డాక్టర్ మనుప్రియకు వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో సరోజ, షబానా, శ్రీదేవి, వసంత, గౌసియా, శ్యామల, నూర్జహాన్ ,తదితరులు పాల్గొన్నారు.

ఊట్కూర్ పోలీస్ స్టేషన్‌లో ఓపెన్ హౌస్ కార్యక్రమం

ఊట్కూర్,అక్టోబరు 23 ప్రభాతవార్త : పోలీస్ స్మారక దినోత్సవం సందర్భంలో ఊట్కూర్ పోలీస్ స్టేషన్ ఉప పరిశీలకుడు సబ్ ఇన్‌స్పెక్టర్ రమేష్ సిబ్బందితో కలిసి ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఊట్కూర్ పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులు విద్యార్థులకు పోలీస్ స్టేషన్ విధి విధానాలు, కమ్యూనిటీ పోలీసింగ్, సీసీ కెమెరాల ప్రాముఖ్యత, సైబర్ నేరాలు, ఈవ్ టీజింగ్, సామాజిక దుష్ప్రవర్తనల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం ద్వారా పోలీసు విభాగం, ప్రజల మధ్య అనుబంధాన్ని బలోపేతం చేయడంతో పాటు, యువతలో సామాజిక బాధ్యతా భావాన్ని పెంపొందించడం లక్ష్యంగా పెట్టుకున్నారు.

ట్రాఫిక్ ఇంచార్జ్‌గా ఎస్సై కృష్ణ చైతన్య నియామకం

నారాయణపేట, అక్టోబరు 23 ప్రభాతవార్త : జిల్లా ఎస్పీ డా. వినీత్ ఆదేశాల మేరకు టౌన్ ట్రాఫిక్ ఇంచార్జ్‌గా ఆర్ఎస్ఐ రిజర్వ్ సబ్ ఇన్‌స్పెక్టర్ కృష్ణ చైతన్యను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.జిల్లా కేంద్రంలో వాహనరద్దీ ట్రాఫిక్ నియంత్రణ రోడ్డు భద్రత చర్యలను మరింత బలోపేతం చేయడం లక్ష్యంగా ఈ నియామకం చేపట్టినట్లు ఎస్పీ తెలిపారు. టౌన్‌లో ట్రాఫిక్ సమస్యలు లేకుండా ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఎస్ఐకి సూచించారు. అలాగే ట్రాఫిక్ నిబంధనల అమలులో కఠినంగా వ్యవహరించి ప్రజల్లో రోడ్డు భద్రతపై అవగాహన పెంచేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో ట్రాఫిక్ నియంత్రణకు పటిష్ట చర్యలుతీసుకోవాలి ప్రజలు ట్రాఫిక్‌నియమాలను కచ్చితంగా పాటించేలా పోలీసులు కృషి చేయాలి రహదారి భద్రతలో ప్రతి పౌరుడి భాగస్వామ్యం అవసరం అని తెలిపారు.

అక్రమ నిర్మాణాలపై గ్రామస్తుల ఫిర్యాదు

ఉప్పునుంతల, అక్టోబరు23 ప్రభాతవార్త: మండలంలోని కాంసానిపల్లిలో అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపట్టకూడదని గురువారం పంచాయతీ కార్యదర్శి సురేష్‌కు గ్రామస్తులు ఫిర్యాదు చేశారు. కంసాని పల్లి గ్రామంలో ఉన్నటువంటి ఖాళీ స్థలంలో తిరుమల మల్లికాడి ధర్మోజి గ్రామ పంచాయతీ అనుమతి లేకుండా అక్రమంగా నిర్మాణ పనులు చేపడుతున్నాడని పంచాయతీ కార్యదర్శికి ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు చేసిన వారిలో శ్రీ ఉమామహేశ్వర దేవస్థాన కమిటీ డైరెక్టర్ కట్టశేఖర్‌రెడ్డి, కొట్రేశినివాస్‌యాదవ్,భయ్యానరేష్, కొమిరే చెన్నకేశవులు, మాగాణి తిరుపతయ్య, కొట్టె సాయిబాబు, తగుళ్ల శివరాజు తదితరులు ఉన్నారు.

వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం

మక్తల్ టౌన్, అక్టోబరు 23 ప్రభాతవార్త: మక్తల్ మండల పరిధిలోని పంచదేవ్ పాడ్ గ్రామంలో మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించబోతున్న వరి కొనుగోలు కేంద్రాన్ని మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బి.గణేష్ కుమార్ ప్రారంభించారు.కార్యక్రమంలో ఏపిఎం నారాయణ, ఏఎంసి డైరెక్టర్ విష్ణువర్ధన్‌రెడ్డి, శాలం బిన్ ఉమర్, మాజీ జెడ్పిటిసి లక్ష్మారెడ్డి, కట్టా సురేష్ గుప్తా, మాజీ ఎంపీపీ గడ్డంపల్లి హనుమంతు, మాజీ సర్పంచ్ కల్పనా కృష్ణ, యువజన కాంగ్రెస్ నాయకుడు చెన్నయ్యగౌడ్, కావలి రాము, గ్రామస్తులు పాల్గొన్నారు.

కోనేరులో ఉచిత వైద్య శిబిరం

అలంపూర్ అక్టోబర్ 23, ప్రభాతవార్త: కల్వరి మినిస్ట్రీ 2025 అక్టోబర్ 23న కోనేరు గ్రామంలో ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించి,స్థానిక సమాజానికి ఆరోగ్య సంరక్షణ సౌకర్యాలు అందుబాటులో ఉన్న వైద్య పరీక్షలు మరియు ఆరోగ్య అవగాహనను అందించే లక్ష్యంతో కల్వరి మినిస్ట్రీ చైర్మన్ వి.ఎస్. అబ్రహం ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు.డాక్టర్ అబ్రహం లింకన్ తో పాటు అంకితభావంతో కూడిన స్వచ్ఛంద సేవకుల బృందం సాధారణ సంప్రదింపులు, మందులు పంపిణీమరియు మంచి ఆరోగ్యం మరియు పరిశుభ్రతను కాపాడుకోవడంపై విలువైన సలహాలను పంచుకుంది. అనితెలిపారు.వంద మందికి పైగా నివాసితులు ఈ కార్యక్రమం నుండి ప్రయోజనం పొందరన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, సంరక్షణ మరియు విశ్వాసంతో కూడిన చర్యల ద్వారా సమాజానికి సేవ చేయడానికి మంత్రిత్వ శాఖ యొక్క నిరంతర నిబద్ధతను వి.ఎస్. అబ్రహం నొక్కిచెప్పారు. శిబిరం విజయానికి దోహదపడిన వైద్య బృందం, స్వచ్ఛంద సేవకులు మరియు స్థానిక మద్దతుదారులకు కూడా ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

భూత్పూర్ కస్తూరీభా బాలికల ఆశ్రమ పాఠశాలను డీఈఓ తనిఖీ

భూత్పూర్,అక్టోబర్ 23,ప్రభాతవార్త : జిల్లా విద్యాశాఖాధికారి(డీఈఓ) ప్రవీణ్‌కుమార్ భూత్పూర్ పట్టణ కేంద్రంలోనికస్తూరీబా బాలికల ఆశ్రమ పాఠశాలను గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థినులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని,వంట మహిళల సమస్య లను వెంటనే పరిష్కరించాలని కూడాఎస్ఓ కవితను అదేశించారు.విద్యార్థినులకు సమయానికి భోజనం అందించాలని సూచించారు.వంట తయారీ పాత్రలు,భోజన సామాగ్రి,సరుకులను డీఈఓ పరిశీలించారు.అనంతరం డీఈఓ తరగతి గదులకు వెళ్లి విద్యార్థినులతో ముచ్చటిం చారు.మరుగుదొడ్ల నిర్మాణాలను జాప్యం చేయకుండా వెంటనే చేపట్టాలని కాంట్రాక్టర్‌ను కోరారు.

ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

- నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

కల్వకుర్తి, అక్టోబర్ 23 ప్రభాతవార్త: ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, ప్రభుత్వం వైద్య రంగాన్ని బలోపేతం చేస్తూ ప్రతి ప్రభుత్వ ఆసుపత్రి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అవసరమైన సదుపాయాలు కల్పిస్తుందని నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు. కల్వకుర్తి పట్టణంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వార్డులు, రిజిస్టర్లు, మందుల నిల్వలు, పరిసరాల పరిశుభ్రతను పరిశీలించారు. సిబ్బంది విధులకు సమయానికి హాజరవుతున్నారా లేదా అని అటెండెన్స్ రిజిస్టర్ ద్వారా పరిశీలించారు. ఆసుపత్రికి రోజువారీగా ఎంతమంది పేషెంట్లు వస్తున్నారో, వారు ఏ రకమైన వ్యాధులతో వస్తున్నారో కూడా తెలుసుకున్నారు. అవసరమైన మందులు అన్ని అందుబాటులో ఉన్నాయా అనే అంశంపై సంబంధిత అధికారులను ఆడిగి వివరాలు తెలుసుకున్నారు. ఆసుపత్రి సందర్శన సందర్భంగా రోగులతో మమేకమయ్యారు. వారిని వ్యక్తిగతంగా పలకరించి, ఆసుపత్రిలో అందిస్తున్న సేవలపై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు.రోగులకు సరైన వసతులు, పరిశుభ్రత, వైద్యులు మరియు సిబ్బంది సహకారం తగిన విధంగా అందుతున్నాయా లేదాఅని విచారించారు.రోగులు ఎదుర్కొంటున్న

ఆసుపత్రిలో రోగులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

సమస్యలు, అవసరాలు, వాటిని వివరంగా విన్నారు. ఆసుపత్రిలో చికిత్స, మందులు, పరీక్షలు వంటి సదుపాయాలు సమృద్ధిగా అందుతున్నాయా అన్నది ప్రత్యక్షంగా రోగుల నుండి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ సీజనల్‌వ్యాధుల వ్యాప్తిని నియంత్రించేందుకు అవసరమైన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలని, ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని,అవసరమైన మందులను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటిస్తూ ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులకు జిల్లా కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట తహసీల్దార్ ఇబ్రహీం,స్థానిక సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

రైతుల భూ సమస్యలను వెంటనే పరిష్కరించాలి

◆ గద్వాల జిల్లా కలెక్టర్ బి. యం సంతోష్

◆ తహసీల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన కలెక్టర్

గద్వాల టౌన్ అక్టోబర్23, ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన భూ భారతి పోర్టల్ ద్వారా రైతులకు సంబంధించిన భూ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి. యం సంతోష్ రెవిన్యూ అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ బి. ఎం సంతోష్ ఇటిక్యాల మండల తాహసిల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా భూభారతి పోర్టల్ ద్వారా రైతుల భూమి కొనుగోలు. విరాసత్. వంటి దరఖాస్తులపై సమాచారాన్ని అడిగి తెలుసుకుని అలాగే ప్రభుత్వానికి సంబంధించిన భూముల వివరాలు అలాగే పెండింగ్ లో ఉన్న భూభారతిలో అలాగే పెండింగ్‌లో ఉన్న భూ భారతి పోర్టల్ ద్వారా దరఖాస్తులపై తహసిల్దార్ వీరభద్రప్పను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఓ గ్రామానికి చెందిన రైతులు భూమి కొనుగోలు చేయగా అట్టి దరఖాస్తులు భూభారతి పోర్టల్ ద్వారా కలెక్టర్ రైతులను అడిగి మట్టి దరఖాస్తును రిజిస్ట్రేషన్ చేశారు. ఈ సంద

తహసీల్దార్ కార్యాలయంలో రైతుల రిజిస్ట్రేషన్ దరఖాస్తును పరిశీలించిన కలెక్టర్

ర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. మండలంలోని రైతులకు భూ సమస్యల పరిష్కారం కోసం అధికారులు పనిచేయాలని ప్రభుత్వ భూములను కాపాడాలని అధికారులు నిబద్ధతతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్. ఐ. లు మనోహర్. మదన్ మోహన్. గ్రామ పాలన అధికారులు. సిబ్బంది పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా ముందుకు..

◆ ఊపిరి ఉన్నంతవరకు ప్రజాసేవకే అంకితం

◆ దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి

మహబూబ్‌నగర్ (చిన్న చింతకుంట) అక్టోబరు 23 ప్రభాతవార్త : దేవరకద్ర నియోజకవర్గఅభివృద్ధి కోసం అంకితభావంతో పనిచేస్తూ ముందుకు సాగుతున్నానని ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి తెలిపారు. గురువారం దమగ్నాపూర్‌లోని తన స్వగృహంలో మదనాపూర్ మండలం దుప్పల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ కార్యకర్తలు, ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి కాంగ్రెస్ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవరకద్ర నియోజకవర్గ అభివృద్ధి కోసం అధిక నిధులు తీసుకొస్తున్నానన్నారు. నియోజకవర్గంలో పరిశ్రమల స్థాపనకు తీవ్రంగా కృషి చేస్తున్నానని ఇక్కడి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని దృఢ నిశ్చయంతో పని చేస్తూ ముందుకు వెళ్తున్నానన్నారు. కాంగ్రెస్ కుటుంబంలో చేరిన ప్రతి ఒక్కరికి పార్టీ అండగా ఉంటుందని, ప్రభుత్వ పథకాలకు అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి అందిస్తామని ఆయన తెలిపారు. గత ప్రభుత్వం పది సంవత్సరాలలో దోచుకోవడం, దాచుకోవడమే తప్ప అభివృద్ధి మరిచిందని ఆయన దుయ్యబట్టారు. రేవంత్ రెడ్డి

పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే జిఎంఆర్

ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను చూసి ఇతర పార్టీలను నాయకులు,కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని ఆయన తెలిపారు. ఇంకా పది సంవత్సరాలు దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యేగా జిఎంఆర్ ఉంటారని ఇది రాసి పెట్టుకోవాలని ఆయన కార్యకర్తలకు తెలిపారు.ఊపిరి ఉన్నంతవరకు ప్రజా సంక్షేమం,నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తానని, ప్రజాసేవ చేయడానికి రాజకీయాల్లోకి వచ్చామనిఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు నరేందర్ రెడ్డి, ఎస్.వెంకటేష్, నాయకులు కరాటే శీను, రాజ వర్ధన్ రెడ్డి ,శేఖర్, లక్ష్మీనారాయణ, ఖాజమ్మ, ఖాజామైనోదిన్ పాల్గొన్నారు.

ఆన్లైన్ సైబర్ మోసాలపై ప్రజలకు అవగాహన కల్పించాలి

- పోలీసు అధికారులు గ్రామాలను సందర్శిస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందించాలి
- రాత్రి సమయాలలో అనవసరంగా రోడ్లపై తిరిగే వారిని కట్టడి చేయండి
- వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్

సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ, హాజరైన పోలీసు అధికారులు

వనపర్తి, అక్టోబరు23 ప్రభాతవార్త: శాంతి భద్రతల పరిరక్షణ ప్రతి పోలీసు ప్రధాన ధ్యేయం కావాలి. ప్రజల నమ్మకాన్ని గెలుచుకునే విధంగా మరింత ఉత్సాహంగా, నిబద్ధతతో పనిచేయాలిఅని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. గురువారం రోజు వనపర్తి జిల్లా కొత్తకోట మండల కేంద్రంలోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్‌లో జిల్లాలోని డిఎస్పీలు, సీఐలు, అన్ని పోలీస్టేషన్ల ఎస్సైలతో జిల్లా ఎస్పీ నెలవారి నేరసమీక్షా సమావేశం నిర్వహించి పెండింగ్ కేసులు తెలుసుకొనిచాలా కాలము నుండిపెండింగ్‌లో ఉన్నటువంటి కేసులను సంబంధిత అధికారులు పూర్తి చేయాలని, పెండింగ్ ఉన్న (అండర్ ఇన్వెస్టిగేషన్) కేసులలో గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసులకు సంబంధించిన డాక్యుమెంట్స్ ఎఫ్ఎస్ఎల్ రిపోర్ట్స్, మెడికల్ సర్టి ఫికెట్ త్వరగా తెప్పించి కేసులు ఛేదించాలన్నారు. ఎస్పీ మాట్లా డుతూ ప్రతి ఎస్సై తమ పరిధిలోని గ్రామాలను క్రమం తప్ప కుండా సందర్శించి,ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకో వాలి. గ్రామ పోలీసు అధికారులు తామందుకున్న గ్రామాలపై పూర్తి అవగాహనతో ఉండి,ముందస్తు సమాచార సేకరణపై దృష్టి పెట్టాలి.రౌడీ షీటర్స్, సస్పెక్ట్‌ల కదలికలపై నిఘా ఉంచాలి. బ్లూకోల్ట్స్ నైట్ పెట్రోలింగ్ సిబ్బంది ఫింగర్ ప్రింట్ డివైస్‌లు వినియోగించి అనుమానాస్పద వ్యక్తుల వివరాలు సేకరించాలి. ఆన్లైన్ సైబర్ మోసాలపై ప్రజలను నిరంతరం అప్రమత్తం చేయాలి. గుర్తు తెలియని నంబర్ల నుండి వచ్చే వీడియో కాల్స్, డిజిటల్ అరెస్టులు, పోలీస్ పేరుతో వచ్చే మోసపూరిత కాల్స్‌ను నమ్మ కూడదని ప్రజలకు తెలియజేయాలి. మోసాలకు గురైన వెంటనే, మొదటి గంటలోపే (గోల్డెన్ అవర్) 1930కు కాల్ చేయాలి లేదా హెచ్‌టిటిపిఎస్//డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.సైబర్‌క్రైమ్.జిఒవి.ఇన్ పోర్టల్ ద్వారా ఫిర్యాదు నమోదుచేయాలి. సమాజ భద్రతలో సిసి కెమెరాల ప్రాధాన్యత ఎంతో ఉందని, ప్రతి గ్రామం, వీధి, పరిశ్రమలు, పవిత్ర స్థలాల్లో కమ్యూనిటీ సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు.ఇంటికి ఏర్పాటు చేసినకెమెరాల్లో వీధి దిశకు ఎదురుగా ఉన్నవాటిని కూడా జియో ట్యాగింగ్ చేయించేందుకు ప్రజల్లో అవగాహన కల్పించాలనిఎస్సైలకు సూచించారు.100 డయల్ కాల్స్‌కు త్వరితగతిన స్పందిస్తూ, ప్రజల నమ్మకాన్ని మరింతగా పెంపొందించుకోవాలని ఎస్పీఆదేశించారు.జిల్లా వ్యాప్తంగా అసాంఘిక కార్యకలాపాలనుపూర్తిగా రూపుమాపడానికి ప్రత్యేక కార్యచరణను అవలంబిస్తూ, ఓపెన్ డ్రింకింగ్, గ్యాంబ్లింగ్, గేమింగ్, మట్కాలాంటి వాటినిపూర్తిగా రూపుమాపేల కృషి చేయాలని తెలిపారు. పోలీస్టేషన్ల పరిధిలో దొంగతనాలు జరగకుండా గట్టిగా గస్తీ నిర్వహిస్తూ రాత్రిసమయాలలో అనవసరంగా రోడ్లపై తిరిగే వారిని కట్టడి చేసి ఫింగర్‌ప్రింట్స్ పరికరం ద్వారా తనిఖీలు చేస్తూ దొంగతనాలను జరుగకుండా ఆరికట్టాలని ఎస్పీ అన్నారు. ఈ సమీక్షా సమావేశంలో వనపర్తి డిఎస్పి వెంకటేశ్వరరావు, డిసిఆర్బీ డిఎస్పీ, ఉమామహేశ్వరావు,వనపర్తి సీఐ కృష్ణయ్య,కొత్తకోట సీఐ రాంబాబు, ఆత్మకూరు సీఐ శివకుమార్, స్పెషల్ బ్రాంచ్ సీఐ, నరేష్, వనపర్తి జిల్లాలోని ఎస్సైలు, డిసిఆర్బి, ఐటి కోర్, కమ్యూనికేషన్, ఫింగర్ ప్రింట్స్, విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రపంచ దేశాలలో లయన్స్ ఇంటర్నేషనల్ ద్వారా సామాజిక సేవలు

కల్వకుర్తి, అక్టోబర్23 ప్రభాతవార్త: ప్రపంచంలోని 210 దేశాలలో లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ ద్వారా సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు లయన్స్ క్లబ్ గవర్నర్ డాక్టర్ మహేంద్రకుమార్ రెడ్డి తెలిపారు. బుధవారం రాత్రి కల్వకుర్తి పట్టణంలోని కేబిఎన్ ఫంక్షన్‌హాల్‌లో లయన్స్‌క్లబ్ కల్వకుర్తి 2025-26 నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అధ్యక్షులుగా చిగుళ్ళపల్లి శ్రీధర్, కార్యదర్శిగా కలిమిచెర్ల గోపాల్, కోశాధికారిగా మిర్యాల శ్రీనివాస్‌రెడ్డిలతో పాటు నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో సామాజిక సేవలు అందిస్తామన్నారు. ప్రధానంగా వైద్య శిబిరాలు,కంటి శిబిరాలతో పాటు,విపత్తులు సంభవించే సమయంలో ఆపదలో ఉన్నవారిని ఆదుకునే కార్యక్రమాలకు లయన్స్ చేయూత అందిస్తుందన్నారు. ప్రపంచవ్యాప్తంగా ప్రతి సంవత్సరం వందల కోట్ల రూపాయల సామాజిక సేవలు లయన్స్ ఇంటర్నేషనల్ ద్వారా అందిస్తున్నట్లు గవర్నర్ మహేంద్రకుమార్‌రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ గవర్నర్ చెన్నకిషన్‌రెడ్డి మాట్లా

నూతన కార్యవర్గాన్ని సన్మానిస్తున్న దృశ్యం

డుతూ లయన్స్ సభ్యులు టీంవర్క్ ద్వారా సామాజిక సేవలు నిర్వహించడంతో పాటు క్లబ్‌అభ్యున్నతికి బాటలువేయాలన్నారు. ప్రధానంగా వైద్య సేవలు అందే కార్యక్రమాలను చేపట్టాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ గవర్నర్లు లయన్ జూలూరు రమేష్‌బాబు, జూలూరు రఘులు మాట్లాడుతూ సామాజిక సేవలలో ఆమనగల్ క్లబ్‌కు దీటుగా కల్వకుర్తి క్లబ్ ఆధ్వర్యంలో సేవలు ముందుకు తీసుకెళ్లాలని కోరారు.ఈ కార్యక్ర మంలో రీజియన్ చైర్మన్ జనార్దన్ రెడ్డి,జోన్ చైర్మన్ లింగయ్య, ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ, క్లబ్ చార్టర్ ప్రెసిడెంట్ కలిమిచెర్ల రమేష్, ప్రోగ్రాం చైర్మన్ శివ్వ జగదీశ్వర్, కో చైర్మన్ జూలూరు సత్యంతో పాటు క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

చలో బీసీల గర్జన కరపత్రం విడుదల

మక్తల్ టౌన్, అక్టోబరు 23 ప్రభాతవార్త: మక్తల్ పట్టణంలో ఐబి దగ్గర అఖిలపక్ష నాయకుల ఆధ్వర్యంలో చలో బీసీల గర్జన కర పత్రం విడుదల చేయడం జరిగింది. అఖిలపక్ష నాయకులు మాట్లాడుతూ ఈనెల 29న జరగబోయే చలో బీసీల గర్జన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. బీసీల ప్రాతిపదికన బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు వెంటనే కల్పించాలని అనంతరం స్థానిక ఎలక్షన్లకు ముందుకు వెళ్లాలని అఖిలపక్ష నాయకులు మాట్లాడటం జరిగింది. భారతదేశంలో జనాభా ప్రాతిపదికన ఎవరి వాటా వాళ్లకు దక్కే క్రమంలో బీసీలకు సైతం 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని అఖిలపక్ష నాయకులు మాట్లాడటం జరిగింది. ఈ కార్యక్రమంలో చలో బీసీల గర్జన సభాధ్యక్షులు కెవి నరసింహ, బీసీ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు రామాంజనేయులు గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయక